రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని మూడో సంవత్సరంలోకి అడుగు పెట్టింది

రాయల్ జర్నలిజం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM






RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 169 | శనివారం 28 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 169 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 28 SATURDAY february 2026 | PAGES : 8 | Rs :2-00


## కర్నూలు నర్సింగ్ కాలేజీలో కశ్మీరీ విద్యార్థినులపై వేధింపులు.. సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు

అమరావతి: కర్నూలులోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో చదువుతున్న కశ్మీరీ విద్యార్థినులపై వేధింపులు జరుగుతున్నాయని, ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని జమ్మూ కశ్మీర్ స్టూడెంట్స్ అసోసియేషన్ (జేకేఎస్ఏ) ఏపీ సీఎం చంద్రబాబు కోరింది. రంజాన్ మాసంలో ప్రత్యేక ఏర్పాట్లు నిరాకరించడం, హిజాబ్ ధరించవద్దని ఒత్తిడి చేయడం, మాటలతో దూషించడం వంటివి చేస్తున్నారని ఆరోపిస్తూ ఇవాళ సీఎంకు లేఖ రాసింది.జేకేఎస్ఏ జాతీయ కన్వీనర్ నాసిర్ ఖుహెమీ తెలిపిన వివరాల ప్రకారం... కర్నూలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ చదువుతున్న దాదాపు 24 మంది కశ్మీరీ విద్యార్థినులు ఈ ఫిర్యాదులు చేశారు. వీరిలో చాలామంది ప్రధానమంత్రి స్కాలర్‌షిప్ స్కీమ్ (పీఎంఎస్ఎస్) కింద చదువుతున్న యువతులే. రంజాన్ మాసంలో సెహ్రీ, ఇఫ్తార్ కోసం ఏర్పాట్లు చేయమని కోరగా, “మతపరమైన ఆచారాలు పాటించాలనుకుంటే కాలేజీలో ఎందుకు చేరారు?” అని యాజమాన్యం ప్రశ్నించిందని విద్యార్థులు ఆరోపించారు.తమ కశ్మీరీ గుర్తింపు, మతం ఆధారంగా లక్ష్యంగా చేసుకుని వివక్ష చూపుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ‘ఉగ్రవాదులు’, ‘ఇడియట్స్’ వంటి పదజాలంతో దూషిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. హిజాబ్ తొలగించాలని ఒత్తిడి చేస్తున్నారని, ఇది తమ ప్రాథమిక హక్కులను ఉల్లంఘించ చడమేనని జేకేఎస్ఏ తెలిపింది. ఈ ఘటనల వల్ల విద్యార్థినులు భయం, అవమానంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతు న్నారని, ఇది వారి చదువుపై ప్రభావం చూపుతోందని వివరించి ంది.ఈ విషయంపై తక్షణమే స్పందించి, నిష్పక్షపాత విచారణకు ఆదేశించాలని చంద్రబాబును జేకేఎస్ఏ కోరింది. విద్యార్థినుల ప్రాథమిక హక్కులకు రక్షణ కల్పించాలని, భయం లేకుండా చదువుకునే వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేసింది. విద్యా సంస్థలు అందరికీ సురక్షితమైన ప్రదేశాలుగా ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వంవెంటనేచర్యలుతీసుకుంటుందనిఆశిస్తున్నట్లు పేర్కొంది.

## వర్సిటీల్లో 'మ్యాన్‌పవర్ ఆడిట్'.. 30 రోజుల్లో అక్రమ నియామకాలపై వేటు: మంత్రి లోకేశ్



అమరావతి: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని (ఏయూ) పూర్తిగా పార్టీ కార్యాలయంగా మార్చేశారని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో గత ఐదేళ్లలో జరిగిన అక్రమ నియామకాలపై ప్రత్యేకంగా 'మ్యాన్‌పవర్ ఆడిట్' నిర్వహిస్తామని, 30 రోజుల్లో నివేదిక తెప్పించుకుని అనర్హులపై వేటు వేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఇవాళ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విశాఖపట్నం ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్.. ఏయూలో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, కాంట్రాక్ట్, రోజువారీ వేతన సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ.. గత ప్రభుత్వంలో వర్సిటీల్లో వైసీపీ కార్యకర్తలను విచ్చలవిడిగా నియమించుకున్నారని, ఈ అక్రమాలపైనే మ్యాన్‌పవర్ ఆడిట్ చేపడుతున్నామని తెలిపారు. ఈ ఆడిట్ పూర్తయ్యాక, ఆర్థిక శాఖతో చర్చించి ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌పై తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు.అదేవిధంగా, ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరుగుతోందని, మరో 45 రోజుల్లో ఆ నివేదిక ప్రభుత్వానికి అందుతుందని మంత్రి వెల్లడించారు. ఆ రిపోర్టు ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గత ప్రభుత్వ నిర్వాకం వల్లే ఏయూ కీర్తి ప్రతిష్ఠలు మసకబారాయని లోకేశ్ విమర్శించారు. 2019లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో 29వ స్థానంలో ఉన్న ఏయూ, 2023 నాటికి 76వ ర్యాంకుకు పడిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే 41వ ర్యాంకుకు మెరుగుపడిందని, త్వరలోనే వర్సిటీని టాప్-10లోకి తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఆంధ్రా యూనివర్సిటీ వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సభ్యులు కోరగా, దానిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. రేపటి విశాఖ పర్యటనలో వీసీతో సమావేశమై శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై సమీక్షిస్తానని, సభ్యుల సలహాలు కూడా తీసుకుని వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు.

## హైడ్రా పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారు: ఈటల రాజేందర్ ఆగ్రహం

హైదరాబాద్ :హైడ్రా పేరుతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కానీ పెద్దల జోలికి వెళ్లడం లేదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగడాలకు కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ ఆయన మీడియాతో మాట్లాడుతూ, మూసీ పునరుజ్జీవనం పేరుతో నిరుపేదలు, సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మధురిట్జ్ అపార్టుమెంట్ వాసులకు తాము అండగా నిలబడతామని ఈటల హామీ ఇచ్చారు.అధికారంలో ఉన్నందుకు పేదలకు మంచి జరిగే పనులు చేయాలి తప్ప వారిని ఇబ్బందులకు గురిచేయవద్దని హితవు పలికారు. ప్రభుత్వం మూడు నాలుగేళ్లుగా ఫీజు రీయింబర్సుమెంట్స్ బకాయిలు క్లియర్ చేయకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలేజీలు ఇబ్బంది పడుతున్నాయని వాపోయారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం విశ్రాంత ఉద్యోగులు ఈ వయస్సులో సచివాలయం చుట్టు చెప్పులు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలతోనే ఖమ్మంలో ఇళ్లను కూల్చివేస్తున్నామని జిల్లా కలెక్టర్ చెబుతున్నారని, న్యాయస్థానాలు కూడా పేదల జీవితాలను దృష్టిలో ఉంచుకుని తీర్పులు ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఖమ్మంలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదలు 40 నుంచి 50 ఏళ్ల క్రితం ఇళ్లు నిర్మించుకుని ఉంటున్నారని, అలాంటి ఇళ్లను నేలపట్టం చేశారని మండిపడ్డారు.

## రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోవడం లేదని ఆ లేఖలో విమర్శించారు. ఎన్నికలకు ముందు హామీలివ్వడం, ఆ తర్వాత మాట తప్పడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. రైతు భరోసా నిధులు ఇప్పటి వరకు జమ చేయలేదని విమర్శించారు.మున్సిపల్ ఎన్నికలు పూర్తికాగానే రైతు భరోసా నిధులు వేస్తామని మిర్యాలగూడ వేదికగా ఫిబ్రవరి 4న మీరే ప్రకటించారు, మీ మాటను మీరే విస్మరిస్తే ఎలా అని ముఖ్యమంత్రిని నిలదీశారు. లక్షలాది మంది రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. మూడో విడతతో కలిపి రూ.27 వేల కోట్ల బకాయిలు ఇవ్వాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. తక్షణమే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. నిధులు విడుదల చేయకుంటే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు.పేదల ఇళ్లను కూల్చడంలో రేవంత్ రెడ్డి ఉత్సాహం చూపిస్తున్నారని బండి సంజయ్ మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కేసీఆర్‌ను మించిపోయారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరిపించే దమ్ము ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## బస్తీల బాట పట్టిన కిషన్ రెడ్డి



హైదరాబాద్ :సికింద్రాబాద్ నియోజకవర్గంలోని బౌద్ధనగర్, సీతాఫల్‌మండి, మెట్టుగూడ డివిజన్లలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈరోజు పర్యటించారు. గల్లీ గల్లీ తిరుగుతూ బస్తీ వాసుల కష్టాలను స్వయంగా అడిగి తెల ుసుకున్న ఆయన, మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ... జీహెచ్‌ఎంసీని మూడు ముక్కలు చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై మండిపడ్డారు. బీజేపీని రాజకీయంగా దెబ్బతీసి, నగరాన్ని మజ్లిస్ పార్టీకి అప్పగించేందుకే ఈ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల సమస్యలను గాలికొదిలేశాయని విమర్శించారు.నగరంలో తాగునీటి ఎద్దడి ప్రారంభమైందని, వర్షపు నీటి కాలువల్లో పూడిక తీయకుండానే కాంట్రాక్టర్లు బిల్లులు డ్రా చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకోవద్దని, సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ సమస్యలపై వెంటనే నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జీహెచ్‌ఎంసీ పాలకవర్గం రద్దయిన నేపథ్యంలో, తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## విద్యా కమిషన్‌లో విద్యావేత్తలేరీ ?

### విద్యావేత్తలే లేని కమిటీ నివేదికతో సాధించేదేమిటి: బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



హైదారాబాద్,: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్‌లో అనుభవమున్న విద్యావేత్తలు లేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్‌లో స్కూల్ పిల్లలకు గానీ, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై హరీష్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు విద్యావేత్తలే లేని కమిటీని వేసి, వారితో విద్యా విధానంపై నివేదిక ఇప్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఎక్కడ అని ప్రశ్నించారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు మినహా, ఎడ్యుకేషన్ లో పీహెచ్‌డీ చేసిన వాళ్లు కానీ, స్కూల్ సిలబస్ తయారీలో, కోర్ సైన్స్ సబ్జెక్టుల్లో పట్టున్న వాళ్లు కానీ ఈ కమిటీలో ఒక్కరైనా లేరని పేర్కొన్నారు. ఈ కమిటీ చైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అని పైగా ఆయనొక ఇంజనీర్ అని అన్నారు. ఆఫీసులు నడపడం వేరు. చదువులు చెప్పడం వేరు. పరిపాలనలో అనుభవం ఉన్నంత మాత్రాన. పిల్లల సైకాలజీ, పాఠాలు చెప్పే పద్ధతుల మీద పూర్తి అవగాహన ఉన్నట్టా. తెలంగాణ విద్యా భవిష్యత్తును మార్చేంత అర్హత, నైపుణ్యం ఈ కమిటీకి ఉందని మీరు నిజంగానే నమ్ముతున్నారా అంటూ ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్‌లో విద్యావేత్తలు, అనుభవం ఉన్న టీచర్లు, పిల్లల మనస్తత్వం తెలిసిన చైల్డ్ సైకాలజిస్టులు, సబ్జెక్ట్ నిపుణులు లేకుండానే రాష్ట్రానికి ఏకంగా ఒక కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచన మీకే దక్కుతుందని పేర్కొన్నారు.సిలబస్ ఎలా ఉండాలి, బోధనా పద్ధతులు ఎలా ఉండాలి అనేది గ్రౌండ్ లెవెల్లో పాఠాలు చెబుతున్న సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ కు తెలుస్తుంది కానీ.. అసలు ఆ సంబంధమే లేని అధికారులకు, వేరే రంగాల వారికి ఎలా తెలుస్తుందని నిలదీశారు. విద్యావ్యవస్థ మీద కనీస అవగాహన లేకుండా, అర్హత లేని వారితో ప్రయోగాలు చేయడం అంటే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని అన్నారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి ఎంత నిర్లక్ష్యంగా గాలికి వదిలేశారో చెప్పడానికి ఈ కమిటీ ఏర్పాటే ఒక ఉదాహరణ అని విమర్శించారు. కొత్త విద్యా విధానం విషయంలో తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పారదర్శకతను కోరుకుంటున్నారని తెలిపారు. గడిచిన రెండేండ్లుగా విద్యాశాఖను గాలికి వదిలేసి, సబ్జెక్ట్ తెలిసిన విద్యావేత్తలకు ఈ బాధ్యత అప్పగించకుండా, సంబంధం లేని వారితో కమిటీ వేసి కాలయాపన చేసి ఏం సాధించినట్లని ఆరోపించారు. వేసిన కమిటీ ఎంత గొప్పగా ఉంటే, వారిచ్చిన నివేదిక ఇంకెంత గొప్పగా ఉంటుందో అర్థమవుతున్నదని, విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించే నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.




రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## మమతా బెనర్జీ కళ్లు తెరవాలి !

బెంగాల్లో సర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అక్కడ జ్యుడిషియల్ అధికారుల అజమాయిషీలో జరగాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటే సర్ ప్రక్రియను అడ్డుకోరాదని మమతా బనర్జీకి సుప్రీం గట్టిగానే సూచించింది. నిజానికి సర్ ప్రక్రియ ద్వారా ఓట్లను సంస్కరించడం అవసరమే. తమిళనాట లక్షల్లో ఓట్లు తొలగించారు. గుజరాత్‌లోనూ తొలగించారు. ఇప్పుడు దక్షిణాదిలో కూడా సర్ ప్రక్రియ కొనసాగనుంది. ఈ క్రమంలో ఓట్లు తొలగింపు వల్ల ఎవరైనా తమ ఓటు నిజంగానే కోల్పోతే వారి పక్షాన ప్రభుత్వం పోరాడాలి. అంతే తప్ప అడ్డుకోవడం సరికాదు. ఇదేదో రాజ్యాంగ విఘాతం కలిగించారన్న రీతిలో ప్రచారం చేయడం విపక్షాలకు తగదు. ఎన్నికల కమిషన్ ఏం చేసినా, ఎలా చేసినా విమర్శించే విపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకెపార్టీలు తీవ్రంగా అడ్డుపడు తున్నాయి. బ్యాలెట్ బాక్స్ లతో ఓటింగ్ విధానం ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతికి మారాక కొన్ని ఎన్ని కల వరకూ బాగా నడిచిందని ప్రశంసలు ఇచ్చిన పార్టీలు ఇప్పుడు ఆ విధానం వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని ఘోషిస్తున్నాయి. పార్టీ ఏదైనా తమకు ఓటింగ్ అనుకూలంగా రాకపోయి ఓటమిపాలైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ ప్రక్రి యలో లోటుపాట్లు ఉన్నందునే తాము ఓడిపోయామని విమర్శలు గుప్పిస్తున్నారు. విపక్ష పార్టీలు తమ స్థానాలు మారినా విమర్శలకు వెనుకాడడం లేదు. 'సర్' పేరెత్తితేనే విపక్షాల్లో అదీ అతి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ అపచారం జరిగిందని అంటున్నారు. ఇలా కాకుండా ఎక్కడైనా ఓట్ల తొలగింపుతో ఎవరైనా నష్టపోతే దానిని ఆధారంగా చేసుకుని పోరాడాలి. కానీ మొత్తం ప్రక్రియనే వ్యతిరేకించడం ద్వారా రాజ్యాంగాన్ని తృణీకరిస్తున్నాయని గుర్తించాలి. సుప్రీం ఇచ్చిన ఆదేశాలు లేదా సూచనలు ఆయా రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇంకా సర్ ప్రక్రియను అప్రతిష్టపాలు చేయాలనే ఆలోచన నుంచి రాజకీయ పార్టీలు బయటపడాలి. ఎన్నికల కమిషన్ పై సవాల్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీపై తమ నిరసన ధ్వనులను పెంచుతున్నాయి. ఒకపక్క ఎన్నికల కమిషన్ త్వరలో ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళ నాడు, కేరళ వంటి రాష్ట్రాలలో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టగా కాంగ్రెస్ అధ్యక్షు డు రాహుల్గాంధీ, 'ఓట్ చోరీ' ప్రచార కార్యక్రమాన్ని బహుళ ప్రచారం చేస్తున్నారు. బీహార్ ఎన్నికల్లో చతికిలపడినా ఓటరు జాబితా విషయంలో రాజీ పడేది లేదనే ధోరణిలో ముందుకు కదులుతున్నారు. బీహార్లో 'సర్' కార్యక్రమం చేపట్టినప్పుడు ఎన్నికల కమిషన్ను కాంగ్రెస్ పార్టీ విపరీ తంగా ఆరోపణలు గుప్పించింది. ఎన్నికల కమిషన్ తన ధోరణిలో తనప్రణాళిక ప్రకారం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టింది. ఎన్నికలు సజావుగానే నడిపించింది. బీహార్లో అప్పటికే అధికారంలో ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. అంటే విపక్షాల అభ్యంతరాలు ఎవరినీ కదిలించలేదన్నది సుస్పష్టం. అయినా కాంగ్రెస్ తదితర పక్షాలు తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లన్న ధోరణిలో తమ పిడివాదంతో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించే నినాదంతో కాంగ్రెస్ సంతకాల సేకరణ చేస్తోంది. బీహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఆలోచనలో మార్పు తెచ్చుకోగలదని అందరూ భావించారు. కానీ అలా జరుగలేదు. కనీసం ఆది నుంచీ ఒకే మాటమీద వ్యవహా రాన్ని నడిపిస్తున్నారు. బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడడం వంటివి ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీలు కలిసికట్టుగా వ్యవహరిస్తున్నాయన్నది కాంగ్రెస్ ఆరోపణలు. బిజెపి ఓటర్లకు ఆయా నియోజక వర్గాల్లో నగదు పంచుతున్నా చర్యలు తీసుకోకుండా, ఇసి సహకరిస్తోందని విపక్షాలు గట్టిగా నమ్ముతున్నాయి.

తాజాగా పశ్చిమ బెంగాల్లో ఓటర్ల జాబితా సవరణ మొదలైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఎన్నికల కమిషన్పై రుసరుసలాడుతున్నారు. దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఒక ఉద్దేశపూర్వక కుట్రగా అభివర్ణించారు. బీహార్ లో 'సర్' అమలులో విజయవంతమైన కార్యక్రమంగా రూపొందించి దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేప ట్టేందుకు ఇసి నిర్ణయం తీసుకుందంటే అది ఎంతోమంచి కార్యక్రమమేననుకోవాలి. అయినా బిజెపియేతర ఇండియా కూటమిలు ప్రధానపక్షమైన కాంగ్రెస్ఎన్నికల కమిషన్ వివవరణలను ఆకళింపు చేసుకోలేకపోయింది. దానికితోడు దేశవ్యాప్త 'సర్' విచారణ కోసం నియమితులైన 16మంది బిఎల్ఎలు ఒత్తిడి వల్లనే మరణించారన్న వార్తలను ఆసరాగా చేసుకుని ఇసి ఒత్తిడిలపై కాంగ్రెస్ ధ్వజమెత్తింది. పశ్చిమ బంగలోని ధులగోరి, బిరాటి, న్యూటేన్ ఘసురి వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే బంగ్లా దేశీయులు ఓటర్ల జాబితా ఏరివేతలో తగు పత్రాలు చూపలేక అక్రమంగా వలస వచ్చినట్లు తేలినవారంతా ఇప్పుడు బంగ్లాదేశ్ దారిపట్టారు. ఇప్పుడీ కార్యక్రమం వలన పశ్చిమ బెంగాల్లో సంక్లిష్ట పరిస్థితులేర్పడ్డా యి. బంగ్లాదేశ్ నుంచి వచ్చి బెంగాల్లో ఉండేవారి పత్రా లను చూసే పనిని బిఎస్ఎఫ్ జవాన్లకు అప్పగించారు. వెనక్కివెళ్లే సమయంలోనూ వీరే వారిపత్రాలను పరిశీ లించి పోలీసులకు పంపాల్సి ఉంటుంది. ఈ పక్రియ ఎంతో కష్టమైనది. సుదీర్ఘమైనది. బంగ్లాదేశీయుల రివర్స్ మైగ్రే షన్తో బెంగాల్ పోలీసులు సతమత మవుతున్నారు. సరైన పత్రాలు లేనివారిని నిర్బంధించి జైల్లోపెట్టే పరిస్థితి ఉంది. నిజానికి బంగ్లాదేశీయులు పశ్చిమ బెంగాల్లో ప్రవేశించిన ప్పుడు దళారీల ద్వారా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు, ఓటరు ఐడీలతో ప్రవేశించారు. ఇప్పుడు అలాంటి ఎన్నీ బయటపడి పత్రాలన్నీ నకిలీవని తేలుతున్నందున మమతా బెనర్జీ సిగ్గుపడాలి.

# ప్రకాశం జిల్లా సర్వజన ఆసుపత్రి...




రాయల్ జర్నలిజం ( ఒంగోలు) ఫిబ్రవరి 27 :
ఈ రోజు ప్రకాశం జిల్లా సర్వజన ఆసుపత్రి సమావేశ మందిరములో ప్రాథమిక మరియు పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్యధికారులకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యములో జిల్లా ఇమ్యూనై?సేషన్ అధికారి డాక్టర్ కమలశ్రీ పర్యవేక్షణలోప్రమాద సంకేతములు గల గర్భవతులు మహిళల సంరక్షణలో నర్సులు మరియు మంత్రసా. ప్రసవ సమయంలో మరియు ప్రసవ ప్రక్రియలో మహిళలను పర్యవేక్షించడం మరియు వారికి మద్దతు ఇవ్వడం. కొత్త మరియు ఆశించే తల్లులకు తమ పిల్లలకు ఎలా ఆహారం ఇవ్వాలి, శ్రద్ధ వహించాలి మరియు స్నానం చేయాలి అని నేర్పించడం.

మీరు ప్రసవంపై నిపుణుడిగా ఉంటారు మరియు మీ బాధ్యతలు వైవిధ్యంగా ఉండే అవకాశం ఉంది. మీరు:
-సంతాన తరగతులు, క్లినికల్ పరీక్షలు మరియు స్క్రీనింగ్‌తో సహా పూర్తి జనన పూర్వ సంరక్షణను అందించడం
-సంక్లిష్ట అవసరాలు ఉన్న మహిళలను గుర్తించడం
-ప్రసవ సమయంలో మరియు ప్రసవ ప్రక్రియలో మహిళలను పర్యవేక్షించడం మరియు వారికి మద్దతు ఇవ్వడం
-కొత్త మరియు కాబోయే తల్లులకు తమ పిల్లలకు ఎలా ఆహారం పెట్టాలి, సంరక్షణ చేయాలి మరియు స్నానం చేయించాలి అని నేర్పండి.

మీరు వివిధ నేపథ్యాల నుండి వచ్చిన మహిళలతో పని చేస్తుండవచ్చు మరియు మీరు విభిన్న వ్యక్తులతో కమ్యూనికేట్ చేయడానికి తగినంత ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలి. కొంతమంది మహిళలు మరియు వారి కుటుంబాలు నిరాశ్రయులై ఉండవచ్చు, సామాజికంగా బహిష్కరించబడి ఉండవచ్చు, వైకల్యాలు కలిగి ఉండవచ్చు లేదా చాలా చిన్నవారై ఉండవచ్చు. ఇతర క్లయింట్లు కొన్ని సాంస్కృతిక లేదా మతపరమైన నేపథ్యాల నుండి వచ్చినవారు కావచ్చు.

గర్భధారణ మరియు జననం యొక్క భావోద్వేగ, శారీరక మరియు మానసిక ప్రక్రియలను అర్థం చేసుకోవడం అన్ని మహిళలకూ అవసరం. కొన్నిసార్లు గర్భధారణలు ప్రణాళిక ప్రకారం జరగవు మరియు మీరు ప్రసవం, గర్భస్రావం,



గర్భస్రావం, నవజాత శిశు మరణాలు మరియు నవజాత శిశు అసాధారణతలపై మద్దతు మరియు సలహాలను అందించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమం లో జిల్లా ఇమ్యూనై?సేషన్ అధికారి డాక్టర్ కమలశ్రీ, జిల్లా టీ ఓ టీ డాక్టర్ సుజన, డాక్టర్ రవళి, ఎన్ జీ ఓ అర్మాన్ అనుదీప్తి మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారులు పాల్గొన్నారు

# మానవ సమాజ అభివృద్ధికి దిక్సూచి సైన్స్!




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 27:
మానవ సమాజ అభివృద్ధికి దిక్సూచి సైన్స్ అని, సమకాలీన సమాజ సమస్యలకు పరిష్కారానికి మార్గదర్శి అని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని (నేషనల్ సైన్స్ డే) పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం, నవ్యాంధ్ర చైతన్య వేదిక ఆధ్వర్యంలో బాపట్ల ఏవీవీ హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం ప్రారంభ కార్యక్రమాలు, జాతీయ సైన్స్ దినోత్సవం ప్రాముఖ్యత - సమకాలీన సమాజం అంశంపై శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవివి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వై. సత్యవతి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకాల్లో ఉన్న సైన్సు పాఠ్యాంశాలను కేవలం మార్కుల కోసం చదవడమే కాకుండా నేటిసమాజ పరిస్థితులకు అన్వయించుకోవాలి అన్నారు. సర్ సివి. రామన్ జీవిత చరిత్ర గురించి తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఆదిమ సమాజం నుండి నేటి ఆధునిక సమాజం వరకు వందలు, వేలాది శాస్త్రీయ ఆవిష్కరణలు, నిత్యం మనం ఉపయోగించుకునే వస్తువులు కనిపెట్టిన ఆధునిక శాస్త్రవేత్తలు గొప్ప మహనీయులు అని, అనాది కాలంలో నిప్పును. వ్యవసాయాన్ని. చక్రాన్ని కనిపెట్టిన సామాన్య ప్రజల నుండి నేటి ఇంటర్నెట్, సెల్ ఫోన్, ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకు మానవ సమాజ అభివృద్ధిలో భాగంగా ఉంటూ అన్ని రంగాలలో నేటి సమాజం మంచి చెడులపై సైన్సు టెక్నాలజీలు తీవ్ర ప్రభావాన్ని చూపగలుగుతున్నాయని అన్నారు. సైన్సును సామాజిక దృక్పథంతో అర్థం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచిరాజు దుర్గ, మోదడుగు సూరిబాబు, వై. నాగేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, పి. నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి, ఎస్ కే. సుభాని, నారాయణ, హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాల డెయిరీ లపై ఆకస్మిక తనిఖీలు

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 27: రాజమహేంద్రవరంలో పాల కల్తీ ఘటనా నేపథ్యంలో బాపట్ల జిల్లాలోని పాల డెయిరీలన్నిటిని తనిఖీ నిర్వహించడం జరుగుతుందని బాపట్ల జిల్లా ఆహార భద్రతా తనిఖీ అధికారి ప్రణీత్ తెలిపారు. శుక్రవారం బాపట్ల పట్టణంలోని పలు పాల డెయిరీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాల నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రిలో పాల కల్తీ వల్ల మృతి చెందిన అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించటంతో బాపట్ల జిల్లాలో ఆహార భద్రత తనిఖీ అధికారులు ఆయా పాల అమ్మకపు కేంద్రాల వద్ద, డెయిరీ ల వద్ద ముమ్మరంగా తనిఖీలను విస్తృతంగా చేపట్టటం జరిగిందన్నారు. ప్రజా ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని, కల్తీ లేని పాలను ప్రజలకు విక్రయించేలా చూడాలని పాల వ్యాపారులతో ఆయన పేర్కొన్నారు. ఆహార భద్రత కమిషనర్ ఆదేశాల మేరకు పాల విక్రయ కేంద్రాలపై తనిఖీలను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో పాలను తనిఖీలు చేసి శాంపిల్స్ పరీక్షా కేంద్రాలకు తరలిస్తామన్నారు. ఎటువంటి కల్తీ ఉన్నట్లు తేలిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రణీత్ హెచ్చరించారు. ప్లాస్టిక్ బాటిల్ లో కానీ, అల్యూమినియం డబ్బాల్లో కానీ పాలను నిల్వ చేయకూడదన్నారు. కేవలం స్టెయిన్లెస్ స్టీల్ పాత్రలోనే పాలను నిల్వ



చేయాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ తనిఖీ లలో ఆహార భద్రతా తనిఖీ సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

# దివ్యాంగులు, ఎస్టీల కొరకు ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 27:నాయకత్వ లక్షణాలను అధికారులు అలవర్చుకుని మంచి నాయకుడుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. దివ్యాంగులు, ఎస్టీల ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను విన్నవించుకున్నారు. తక్షణమే ఆయన వాటికి పరిష్కార మార్గం చూపారు. తదుపరి జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం జాతీయ వార్షిక ప్రణాళిక-వృద్ధుల హక్కులు చట్టం పై అవగాహన కల్పిస్తూ రూపొందించిన కరపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చేతిపంపులు, బోర్లు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ప్రణాళికతో ముందస్తుగా నీటి వనరులను సమకూర్చుకోవాలన్నారు. జిల్లా అధికారులంతా కలిసికట్టుగా పనిచేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. టీం వర్క్ తో మంచి ఫలితాలు, ప్రయోజనాలను ఇస్తుందన్నారు. ఇదే మాదిరిగా మండల స్థాయిలోని అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. మండల స్థాయి అధికారులను ఓకే చోట చేర్చి వర్క్ షాప్ నిర్వహించడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో అన్ని మండలాలలోని అధికారులకు వర్క్ షాప్ నిర్వహిస్తామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. బాపట్ల సేవా సేతు కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. మంచి ఆలోచనలు, ప్రజలకు మేలు చేయాలనే దృక్పథంతో బాపట్ల సేవా సేతు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నూతనంగా ప్రవేశపెట్టారని ప్రశంసించారు. ఆయన హృదయంలో మెదిలిన ఆలోచనలు కార్యరూపం దాల్చడంతో ఎంతోమందిలో స్ఫూర్తినింపాయన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, విభిన్న ప్రతిభావంతులు వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకురాలు సువార్త, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# విద్యార్థులకు విజ్ఞాన యాత్ర



రాయల్ జర్నలిజం (ఒంగోలు) ఫిబ్రవరి 27 : శుక్రవారం అమరావతి నందు డీ.జే.ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఒంగోలు నియోజక వర్గంలోని ఉచితంగా చదివిస్తున్న 100 మంది విద్యార్థులును శాసనసభను సందర్శించడం జరిగినది. బాలల శాసనసభ యాత్ర పేరుతొ అసెంబ్లీ సమావేశాలు ఎలా నిర్వహిస్తారో సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు ఎలా చర్చిస్తారో అని విద్యార్థులకు విజ్ఞాన యాత్రలో భాగంగా విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబు కార్యక్రమన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీ అవరణలో శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు మరియు ట్రస్ట్ సభ్యులకు విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేయండం జరిగినది. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమం మాత్యులు స్వామి , విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ గారు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి , గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తముల అశోక్ రెడ్డి , ట్రస్ట్ నిర్వాహకులు దామచర్ల నాగ సత్యలత , దామచర్ల అనిషా లక్ష్మి మరియు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నడం జరిగినది.

# మొక్కల చెల్లింపు వ్యవహారంలో అవకతవకలు

### ఇన్‌చార్జి ఈ సి వి. వి.శివారెడ్డి సస్పెన్షన్

రాయల్ జర్నలిజం ( తర్లుపాడు) ఫిబ్రవరి 27 :
తర్లుపాడు లోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ప్రస్తుతం ఇన్‌చార్జి ఈసి గా విధులు నిర్వహిస్తున్న వి. వి. శివారెడ్డిని తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.గతంలో అర్ధవీడు మండలంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేసిన సమయంలో మొక్కల చెల్లింపుల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు నమోదయ్యాయి. ఈ మేరకు లోకాయుక్తలకు ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టినట్లు తెలిసింది. విచారణలో ఆరోపణలు నిర్ధారణ కావడంతో సంబంధిత ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. జోసెఫ్ కుమార్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని అధికారులు తెలిపారు.

# యానాదుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి




రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 27:
బాపట్ల జిల్లాలోని వేటపాలెం, బాపట్ల, చెరుకుపల్లి మండలాలలోని గిరిజనులైన యానాది ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యలపై యానాదులు (గిరిజన) యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లోని పీఆర్ఎస్ హాల్ నందు శుక్రవారం జరిగిన గిరిజన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ వినోద్ కుమార్‌కు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యానా



దులు (గిరిజన) యూత్ ఫెడరేషన్ నాయకులు, బాపట్ల డీవీఎంసీ మెంబెర్ కొమరగిరి వెంకట ప్రసాద్, జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గందళ్ళ నరేష్, సంయుక్త కార్యదర్శి ఇండ్ల సుధాకర్, వేటపాలెం మండల మహిళ అధ్యక్షురాలు రాపూరి అల్లూరమ్మ, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

# సాసెట్ రజితోత్సవ్ గోడ పత్రిక ఆవిష్కరణ



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 27:
స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో మార్చి 5, 6 తేదీలలో జరుగనున్న కళాశాల రజతోత్సవం సందర్భంగా జాతీయ టెక్నికల్ సింపోజియం సాసెట్ రజితోత్సవ్ గోడ పత్రికను కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు సంయుక్తంగా శుక్రవారం కాలేజీలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్ బాబు మాట్లాడుతూ జాతీయ టెక్నికల్ సింపోజియం 'సాసెట్ రజితోత్సవ్' నందు కాగిటో (పి.పి.టి), విజన్ యక్స్ (ప్రాజెక్ట్ ఎక్స్‌పో), టెక్‌ట్రాక్స్ (టెక్నికల్ క్విజ్), పిచ్ ఫర్‌ఫెక్ట్ (ఐడియా పిచ్చింగ్), రాంపేజ్ (కల్చరల్), స్ప్రింట్ యక్స్ (హెకథాన్), పిక్ స్టోరి (ఫోటోగ్రఫి), హెడ్‌షాట్ హంట్ (ఇ స్పోర్ట్స్), జెమిని (ఎఐ ఈవెంట్), ఫాంటసి ఫీవర్ (స్పెషల్ బిడ్డింగ్) వంటి వివిధ విభాగములందు పోటీలు నిర్వహిస్తున్నట్లు, మొత్తం రు. 5.00 లక్షల బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు కళాశాల వెబ్‌సైట్‌ను సందర్శించవలసినదిగా ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు వివిధ స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్రిడిటేషన్స్ డైరక్టర్ డా. సి. సుబ్బారావు, అడ్మినిస్ట్రేషన్ డైరక్టర్ వనమా దొరనాగసాయినాథ్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి. రమణమూర్తి, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# మా కంభం చెరువు

## ఆసియా ఖండంలోనే అతి పెద్ద చెరువు కంభం చెరువు : ఎమ్మెల్యే ముత్తుముల



రాయల్ జర్నలిజం ( కంభం) ఫిబ్రవరి 27 :మార్కాపురంజిల్లా : అసెంబ్లీ లో ఈరోజు క్వశ్చన్ అవర్ లో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడితు



ఆసియా ఖండంలోనే అతి పెద్ద చెరువు మా కంభం చెరువు అని ఈ చెరువు ను శ్రీ కృష్ణ దేవరాయలు హయంలో వారి సతీమణి నిర్మించారు. ఈ చెరువు ను పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తే కొత్తగా ఏర్పడినా మార్కాపురం జిల్లా లో పర్యాటకులకు మేలుజరుగుతుందని, అలాగే చెరువు పూడికను తీసి, కాలువలను ఆధునికరణ చేస్తే చివరి భూములకు నీరు అందుతుందని స్పీకర్ ద్వారా సంబందించిన శాఖ మంత్రివర్యులకు మా గిద్దలూరు నియోజకవర్గ ప్రజల తరుపున అశోక్ రెడ్డి తెలిపారు...

# ఆ ప్రాంత ప్రజల, రైతుల మనోభావాలు కాపాడాలని విజ్ఞప్తి..

## రైతాంగ ప్రయోజనాల కోసం..




రాయల్ జర్నలిజం ( గిద్దలూరు) ఫిబ్రవరి 27 :
గిద్దలూరు ఎమ్మెల్యే "ముత్తుముల"కు మాజీ ఎమ్మెల్యే "అన్నా" విజ్ఞప్తి:"వెలుగొండ ప్రాజెక్టు జలాల సాధనలో అంతర్భాగమైన,గతంలో పోరాడి సాధించుకున్నవెలగలపాయ-పాపినేనిపల్లె లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అనివార్య కారణాలతో ఆగింది,ప్రస్తుత ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను తిరిగి మంజూరు చేయిచి ఆప్రాంత ప్రజల,రైతుల మనోభావాలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నా.."అనిగిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అన్నా రాంబాబు మీడియా సమావేశంలో కోరారు.

# టీడీపీ కి సభ్యత్వానికి రాజీనామా: బిల్లులు పడలేదని చెప్పుతో కొట్టుకున్న టీడిపి నేత



రాయల్ జర్నలిజం (మార్కాపురం)ఫిబ్రవరి 27 :ఏళ్ల తరబడి టిడిపిలో ఉన్న విలువలేదని ప్రకాశం జిల్లాకి చెందిన ఓ టిడిపి నాయకుడు తన చెప్పుతో తానే కొట్టుకున్నాడు.ముండ్లమూరు టిడిపి మాజీ మండల కన్వీనర్ సోమేపల్లి శ్రీనివాసరావు మొదటి నుంచి టిడిపిలోనే కొనసాగుతున్నారు.మండలంలో అభివృద్ధి పనులు చేయించగా టిడిపి అధికారంలోకి వచ్చిన బిల్లులు పడలేదన్నారు.చెప్పులు అరిగేలా తిరిగినా న్యాయం జరగలేదన్నారు.చివరికి విసుగు చెంది టిడిపికి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానన్నారు.

# ప్రజా దర్బార్ నిర్వహణ



రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 27:
ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అదేశానుసారం మండలంలోని కొత్తపేటలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి ఫోర్ సిబ్బంది, నాయకులు ప్రజల వద్ద నుండి వినతుల అర్జీలు స్వీకరించారు. మొత్తం 53 పైగా అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణం, స్థలము కోసం 25, పెన్షన్స్ 22, పలు సమస్యలపై 6 వచ్చాయని కార్యాలయ సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లలిత, ఏఎంసి డైరెక్టర్ పద్మిని, పట్టణ అధ్యక్షుడు సురేష్, మహిళా అధ్యక్షురాలు నాగేంద్రమణి, బీసీ నాయకురాలు నాగలక్ష్మి, రాణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# యానాదుల అభివృద్ధి, సంక్షేమానికి తోడ్పడాలి




రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 27: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యానాదుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్టీ వర్గీకరణ కూడా చేసి యానాదులకు న్యాయం చేయాలని, యానాదుల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడాలని రాష్ట్ర యానాది సంఘ నాయకులు వేటగిరి సంజీవరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్టీ వర్గానికి చెందిన యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఈనెల 23 నుంచి 27 వరకూ ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో చీరాల నాయకులు శుక్రవారం పాల్గొన్నారు. రాష్ట్ర యానాది సంఘ నాయకులు వేటగిరి సంజీవరావు మాట్లాడుతూ ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకుని తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిరువీధుల శ్రీను, పొట్లూరి దుర్గారావు, ఇండ్ల దుర్గాప్రసాద్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# చలో విజయవాడ మహా ధర్నాకి అంగన్వాడీలు సిద్ధం కావాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 27: అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బాపట్ల ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్మికులు, స్కీం వర్కర్లు వేతనాలు పెంచారని ఆందోళన చేస్తున్నా పట్టించుకోకుండా రాష్ట్రప్రభుత్వం ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల గిఫ్ట్ కూపన్లు ఇవ్వటం ఏంటని ప్రశ్నించారు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందో లేదో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్‌కు



నిర్దిష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని, పెండింగ్‌లో ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మే నెల అంగన్వాడి సెంటర్లకు సెలవులు ఇవ్వాలని, మెనూ చార్జీలు పెంచాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగక అంగన్వాడీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వేతనాలు పెరగక, మరోవైపు యాప్‌లతో పని భారంతో శారీరక, మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి వేల సంఖ్యలో పోస్ట్ కార్డుల ద్వారా ఉత్తరాలు రాసి బాపట్ల హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్ట్ బాక్స్ లో ఉత్తరాలను వేసి వినూత్న పద్ధతిలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్టిసి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు తిరుమల రెడ్డి,మున్సిపల్ యూనియన్ బాపట్ల జిల్లా కార్యదర్శి సామ్యూల్ మద్దతుని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఝాన్సీ, బ్యూలా,ప్రమీల బాపట్ల సిఐటియు నాయకులు శరత్ తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# రాయవరం డిప్యూటీ తహసీల్దార్ భర్త దారుణ హత్య.. ప్రేమ వివాహం చేసుకున్న కొద్దిసేపటికే పరువు హత్య

అమరావతి : ఏపీలో పరువు హత్య కలకలం రేపింది. తూర్పుగోదావరి జిల్లాలో తమ చెల్లి వేరే కులం వ్యక్తిని ప్రేమ పెళ్లి చేసుకుందనే కోపంతో.. ఆమె భర్తను సోదరులు దారుణంగా హత్య చేశారు. తూర్పుగోదావరి జిల్లాలోని ద్వారకపూడి శివారు వేముపల్లిలో ఈ ఘటన జరిగింది. రాయవరం డిప్యూటీ తహిసీల్దార్ సంధ్య బట్టల వ్యాపారి సూర్యప్రకాష్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఆ తర్వాత కొన్ని గంటలకే ఈ దారుణ ఘటన జరిగింది.తూర్పుగోదావరి జిల్లాలో పరువు హత్య కలకలం రేపింది. తమ సోదరిని ప్రేమ వివాహం చేసుకున్న వ్యక్తిని ఆమె సోదరులు దారుణంగా హత్య చేశారు. మండపేట మండలం ద్వారపూడిలో శివారు వేములపల్లిలో ఈ దారుణం జరిగింది. జెడ్ మేడపాడకు చెందిన సంధ్య రాయవరంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్నారు. వేములపల్లికి చెందిన పీవీవీ సూర్యప్రకాషరావు వస్త్ర వ్యాపారి. సంధ్య, సూర్యప్రకాష్ క్లాస్‌మేట్స్.. అయితే వీరిద్దరు గతకొంతకాలంగా ప్రేమలో ఉన్నారు. ఇద్దరివి వేర్వేరు కులాలు కావడంతో సంధ్య కుటుంసభ్యులకు అది ఇష్టం లేదు. అయితే వీరిద్దరు పెళ్లికి పెద్దలు అంగీకరించరని భావించి అన్నవరంలో ప్రేమ వివాహం చేసుకున్నారు.అయితే ఈ పెళ్లి విషయం సంధ్య అన్నదమ్ములకు తెలిసింది. తమ చెల్లెలు సంధ్య కులాంతర వివాహం చేసుకోవడంతో అన్నదమ్ములు రగిలిపోయారు. అర్ధరాత్రి వేములపల్లిలో సూర్యప్రకాష్ ఇంటికి వెళ్లారు. అక్కడ ఆయనపై సంధ్య అన్నదమ్ములు దాడి చేశారు.. దారుణంగా రాళ్లతో కొట్టి చంపారు. ఈ ఘటనలో సూర్యప్రకాష్ అక్కడికక్కడే చనిపోయాడు. ఈ హత్యపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. గమనించిన స్థానికులు నిందితుల్ని పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగిం చారు. సూర్యప్రకాష్‌ను హత్య చేసిన నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. వివాహనం చేసుకున్న కొన్ని గంటలకే సూర్యప్రకాష్‌ను దారుణంగా హత్య చేశారు. పోలీసులు ఈ ఘటనపై మరిన్ని వివరాలు సేకరించే పనిలో ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంటుంది. డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న సంధ్య భర్తను హత్య చేయడం స్థానికంగా కలకలం రేపుతోంది.

# ఏపీలో అనర్హుల ఇళ్ల పట్టాలు రద్దు చేస్తాం..

## ఎవరివో క్లియర్‌గా చెప్పిన మంత్రి, కీలక ప్రకటన




అమరావతి : ఏపీ అసెంబ్లీలో గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి కీలక ప్రకటన చేశారు. గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన ఇట్ట పట్టాలలో అక్రమాలు జరిగాయన్నారు. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామన్నారు. కొంతమంది నేతలు ఇళ్ల పట్టాళల విషయంలో అవకతవకలకు పాల్పడినట్లు వివిరించారు. ఈ అక్రమాలపై విచారణ జరుపుతామని.. అనర్హుల ఇళ్ల పట్టాలను రద్దు చేస్తామన్నారు మంత్రి కొలుసు పార్థసారథి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇళ్ల పట్టాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. అనర్హుల పట్టాలను రద్దు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్లపట్టాల జారీలో భారీగా అక్రమాలు జరిగాయన్నారు. కొందరు నేతలు తమకు నచ్చిన వారికి పట్టాలు ఇచ్చి అక్రమాలకు పాల్పడినట్లు చెప్పుకొచ్చారు. ఈ అక్రమాలపై విచారణ జరిపించి.. అనర్హుల పట్టాలను రద్దు చేస్తామని మంత్రి తెలిపారు. అసెంబ్లీలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు అసెంబ్లీలో గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాల జారీలో అక్రమాలకు పాల్పడ్డారని, నకిలీ పట్టాలను కూడా ఇచ్చారని ప్రస్తావించారు.గత ప్రభుత్వ హయాంలో కొన్ని జిల్లాలో మరీ దారుణంగా రైతుల నుంచి భూములు కొనుగోలు చేయకముందే పట్టాలు ఇచ్చారని మంత్రి పార్థసారథి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇస్తుందని తెలిపారు. అలాగే ఇళ్ల పట్టాలు ఇచ్చిన తర్వాత ఒకరి బదులు మరొకరు ఇళ్లు నిర్మించుకున్న ఘటనలు ఉన్నాయని.. ఇద్దరిని కూర్చోబెట్టి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఒకవేళ ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యం ఉంటే కనుక వారిపై చర్యలు తీసుకుంటామన్నారు మంత్రి. ఏపీలో కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎంఏవై కింద అర్బన్‌లో ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు అందిస్తున్నామని తెలిపారు. అదే రూరల్ ప్రాంతంలో అయితే రూ.1.59 లక్షలు ఇస్తున్నామన్నారు.పట్టణ ప్రాంతం, గ్రామీణ ప్రాంతంలోని ఇళ్ల నిర్మాణానికి తేడా ఉందన్నారు మంత్రి పార్థసారథి. యూఎల్‌బీ, యూడీఏలో ఒకే రకమైన అమౌంట్ అందించాము అన్నారు. కేంద్రం యూఎల్‌బీ, యూడీఏలను వేరు చేసిందని వివరించారు. యూఎల్‌బీలకు సమానంగా సీఆర్‌డీఏ, వీఆర్‌డీఏల్లో మాత్రమే నిధులు ఇసున్నారన్నారు. అంతేకాదు పట్టాల పంపిణీలో గందరగోళం ఉందని.. దీనిపై విచారణ చేసి అనర్హులకు రద్దు చేస్తామని తేల్చి చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో సరిహద్దు రాళ్లు పాతడంపై పెట్టిన శ్రద్ధ.. భూముల రీసర్వేపై చూపించలేదన్నారు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్. కూటమి ప్రభుత్వం రీసర్వేను అన్ని సమస్యలు పరిష్కరించేలా, అందరికీ ఆమోదయోగ్యంగా చేస్తోంది అన్నారు. భూ ఆక్రమణలకు తావు లేకుండా కూటమి ప్రభుత్వం 2.0 సర్వేలు నిర్వహిస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6,688 గ్రామాల్లో భూ రీ సర్వే పూర్తి చేశామని.. రికార్డులను డిజిటలైజ్ చేయడం, మ్యుటేషన్‌ను ఆటోమేట్ చేయడం, పారదర్శకతను పెంచడం, భూ వివాదాలను తగ్గించడం కోసం 2018లో టీడీపీ ప్రభుత్వ హయాంలోనే జీఓ నంబర్ 1348 ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని మంత్రి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. త్వరలోనే అన్నిసమస్యల్ని పరిష్కరిస్తామన్నారు.

# రైతులకు పుట్టగొడుగుల సాగుపై శిక్షణ కార్యక్రమం



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 27: మాంసాహారాన్ని మించిన ప్రోటీన్లు పుట్టగొడుగులలో పుష్కలంగా ఉన్నాయని, మారుతున్న పర్యావరణానికి అనుగుణంగా పుట్టగొడుగులను ఆహారంగా తీసుకోవడం శ్రేయోదాయకమని బాపట్ల వ్యవసాయ కళాశాల మొక్కల తెగుళ్ళ విభాగాధిపతి డా. వి. ప్రసన్నకుమారి అన్నారు. తోటమాలపల్లి గ్రామంలో పుట్టగొడుగుల పెంపకంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె పుట్టగొడుగుల ప్రాధాన్యతను, దానిలోని పోషక విలువలను గురించి రైతులకు తెలియజేశారు. పుట్టగొడుగుల పెంపకం పై వారికి పూర్తి అవగాహనను కల్పించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. షేక్ అబ్దుల్ సలాం పుట్టగొడుగుల పెంపక విధానాన్ని రైతులకు సమగ్రంగా వివరించారు. వ్యవసాయ కళాశాల నాలుగవ సంవత్సరం ఈ.ఎల్.పి. విద్యార్థులు ఈ పుట్టగొడుగుల పెంపక విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. యువ రైతులు చురుగ్గా పాల్గొన్న ఈ కార్యక్రమంలో రైతులకు వరిగడ్డి సంచి, విత్తనములు, భావిష్టిన్ బ్యాగు, పుట్టగొడుగులను సాగు చేసే విధానం గురించిన పుస్తకాన్ని అందించారు.

# గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు ప్రమోషన్లు.. మంత్రి కీలక ప్రకటన




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాలుగా పేరు మారుస్తూ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ పేరు మార్పు బిల్లును మంత్రి స్వామి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ కార్యలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవల్ని అందిస్తున్నామని.. స్వర్ణాంధ్ర సాధనకు కృషి చేస్తున్నామన్నారు మంత్రి స్వామి. ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది.ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ, వార్డు సచివాలయాల పేర్లు మార్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల పేరును గ్రామ, వార్డు స్వర్ణ కార్యాలయాలుగా మార్పునకు సంబంధించిన సవరణ బిల్లును రాష్ట్ర గ్రామ, వార్డు స్వర్ణశాఖ మంత్రి శ్రీబాల వీరాంజనేయస్వామి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సభలో ఆమోదం పొందిన తర్వాత మంత్రి కీలక ప్రకటన చేశారు. గ్రామ, వార్డు స్వర్ణ కార్యాలయాల్లో ఉద్యోగుల విధులు, బాధ్యతలపై గందరగోళాన్ని తొలగించామన్నారు మంత్రిస్వామి. ప్రభుత్వం జిల్లా, మండల, మున్సిపల్ స్థాయిలో పర్యవేక్షణ వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. అంతేకాదు గ్రామ, వార్డు స్వర్ణ కార్యాలయాల్లోని అన్ని విభాగాల ఉద్యోగులకు పదోన్నతులు (ప్రమోషన్లు) కల్పిస్తామని తెలిపారు.గ్రామ, వార్డు స్వర్ణ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగుల్లో అర్హులైన వారందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించిన విషయాన్ని గుర్తు చేశారు. ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాలని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారన్నారు. గత 19 నెలల్లో గ్రామ, వార్డు కార్యాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా వ్యవస్థలో ఎన్నో మార్పులు చేశామన్నారు. ఇప్పటికే గ్రామ, వార్డు స్వర్ణ కార్యాలయాలను జనాభాకు తగిన విధంగా వర్గీకరించామన్నారు.ఒకే పట్టణం, ఒకే డివిజన్, వార్డుల్లో రెండు, మూడు కార్యాలయాలు ఉన్నయాని గుర్తు చేశారు. వీటికి సంబంధించి స్థలం అందుబాటులోకి వస్తే వాటిని కూడా విభజిస్తామన్నారు. అవసరాలకు తగిన విధంగా గ్రామాల్లో వెటర్నరీ, ఉద్యాన, మత్స్య కార్యదర్శుల పోస్టులను రేషన్‌లైజేషన్ చేసినట్లు మంత్రి స్వామి తెలిపారు. అంతేకాదు గ్రామ, వార్డు స్వర్ణ కార్యాలయా స్టేషనరీ, ఇంటర్నెట్ ఖర్చుల కోసం ప్రతి నెలా రూ.1000 చెల్లిస్తున్నట్లు కర్షీడా తెలిపారు. గత ప్రభుత్వంలో లోపభూయిష్టంగా ఉన్న వ్యవస్థను కూటమి ప్రభుత్వం పటిష్టంగా తీర్చిదిద్దుతోందన్నారు మంత్రి స్వామి.ఏపీ ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047 దిశగా అడుగులు వేస్తోందని.. ఈ విజన్‌కు అనుగుణంగా గ్రామ, వార్డు స్వర్ణ కార్యాలయాలకు సంబంధించిన విధుల్లో మార్పులు చేశామన్నారు మంత్రి స్వామి. సచివాలయాల పేర్లను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా మార్చామన్నారు. గవర్నర్ ఈ ఏడాది జనవరిలో గెజిట్ ద్వారా ఆర్డినెన్స్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కొన్ని చోట్ల కార్యాలయాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని.. వాటిని ప్రభుత్వ భవనాలున్న చోటికి మారుస్తామన్నారు. అంతకముందు ఏపీ శాసనసభలో గ్రామ, వార్డు సచివాలయాల చట్ట సవరణ బిల్లును మంత్రి స్వామి ప్రవేశపెట్టగా, సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుకు ఆమోదం లభించడంతో.. రాష్ట్రంలోని ప్రతి గ్రామ, వార్డు సచివాలయాలను ఇకపై స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాలుగా పిలవాల్సి ఉంటుంది.

# ఏపీలో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం.. పథకం అమలు చేసేందుకు ముహూర్తం ఫిక్స్




అమరావతి : ఏపీ ప్రభుత్వం దివ్యాంగులకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపగా.. పథకాన్ని అమలు చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. వచ్చే నెల నుంచి దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అమలు చేయనున్నారు. అయితే ఈ ఏ డేట్ అనేది త్వరలోనే క్లారిటీ వస్తుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదం కూడా తెలిపారు. అయితే వచ్చే నెల నుంచి దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఉగాదికి ప్రారంభిస్తారా, ఇంకా ఏదైనా డేట్ ఫిక్స్ చేస్తారా అనేది పూర్తి స్థాయిలో క్లారిటీ రావాల్సి ఉంది. త్వరలోనే ఈ అంశంపై క్లారిటీ వస్తుంది అంటున్నారు. దివ్యాంగులకు పథకం అమలు చేసేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటివరకు దివ్యాంగులు ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ కల్పిస్తున్నారు. తాజాగా ఉచితంగా బస్సుల్లో ప్రయాణించేందుకు అవకాశం కల్పించడంతో ఆర్థిక భారం తగ్గుతుందని చెబుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే వెసులుబాటు కల్పించింది ప్రభుత్వం. అయితే స్త్రీ శక్తి పథకాన్ని వర్తిస్తున్న ఐదు రకాల బస్సుల్లోనే దివ్యాంగులకు వర్తిస్తుంది. ఈ ఐదు బస్సుల్లో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. కేవలం ఈ బస్సుల్లో మాత్రమే ఉచితంగా ప్రయాణం చేయొచ్చు. 40 శాతానికిపైగా వైకల్యం ఉన్నవారికి మాత్రమే ఈ ఉచిత బస్సు ప్రయాణం వర్తిస్తుంది. అయితే దివ్యాంగులు ఉచిత బస్సు ప్రయాణం కోసం సదరం ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. ఈ ఐదు బస్సు సర్వీసులు కాకుండా.. ఇతర సర్వీసుల్లో దివ్యాంగులకు యథావిధిగా 50 శాతం రాయితీ కొనసాగుతుంది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. ఈ మేరకు అధికారులు కసరత్తు చేయగా.. కేబినెట్‌లో చర్చించి ఆమోదం తెలిపారు. త్వరలోనే ఉత్తర్వులు జారీ చేసి ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ నిర్ణయంతో దివ్యాంగులకు ఊరట దక్కింది. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఇంద్రధనస్సు పేరుతో అందించనున్నట్లు ఇటీవల ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీ ప్రకటించారు.

# ఫోన్‌పే, గూగుల్ పేకు 'యాపిల్' చెక్ భారత్‌లో పేమెంట్ సర్వీసులు.. దిగ్గజ బ్యాంకులతో చర్చలు!




అమరావతి : ఫోన్ తయారీ సంస్థ దిగ్గజ యాపిల్ కంపెనీ భారత్‌లో పేమెంట్ సర్వీసుల్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు చూస్తోంది. గూగుల్ పే, ఫోన్ పే సహా ఇతర యూపీఐ పేమెంట్ యాప్స్‌కు యాపిల్ పే గట్టి పోటీ ఇవ్వనుంది. ఈ ఏడాది మధ్యకల్లా లేదా వచ్చే ఏడాది ప్రారంభంలో వచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే పలు దిగ్గజ బ్యాంకులతో సంప్రదింపులు జరుపుతోంది. అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం యాపిల్ సంస్థ.. పెద్ద స్కెచ్ వేసింది. డిజిటల్ పేమెంట్స్‌లో మేజర్ మార్కెట్‌గా ఉన్నటువంటి భారత్‌లో తన చెల్లింపుల సేవల్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు యాపిల్ సంస్థ.. యాపిల్ పే సర్వీసుల్ని త్వరలో ప్రారంభించనున్నట్లు సమాచారం. అన్నీ కుదిరితే ఈ ఏడాది రెండో అర్ధభాగంలో లేదా వచ్చే ఏడాది ఆరంభంలోనే వచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటోందని సమాచారం. భారత్‌లో పేమెంట్ సర్వీసుల కోసం యాపిల్ కంపెనీ.. ఇప్పటికే భారత్‌లోని దిగ్గజ బ్యాంకులు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంకులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.ఇంకా ఇదే సమయంలో కార్డ్ ఆధారిత పేమెంట్స్ కోసం వీసా, మాస్టర్ కార్డ్ వంటి సంస్థలతోనూ సంప్రదింపులు చేస్తోంది. ఇక్కడ యూపీఐ సహా కార్డ్ ఆధారిత పేమెంట్స్ చేసేందుకు వీలుగా యాపిల్ పే సర్వీసులు తీసుకొస్తున్నట్లు సమాచారం. ఐఫోన్, యాపిల్ వాచ్ ద్వారా కాంటాక్ట్ లెస్ పేమెంట్స్ కూడా చేసేందుకు వీలు కల్పించనుంది. ఇంకా ఆర్బీఐ ఇటీవల అనుమతించిన బయోమెట్రిక్ అథెంటికేషన్ ద్వారా లావాదేవీలు మరింత సులభతరం కానున్నట్లు తెలుస్తోంది.భారత్‌లోకి యాపిల్ పే సర్వీసులు వస్తే.. అది ప్రస్తుతం భారతీయ డిజిటల్ పేమెంట్స్ మార్కెట్లో ఆధిపత్యం చెలాయిస్తున్న ఫోన్‌పే, గూగుల్ పే, అమెజాన్ పే, పేటీఎం వంటి వాటికి గట్టి దెబ్బ తగలనుందని తెలుస్తోంది. వీటికి యాపిల్ పే.. కచ్చితంగా సవాల్ విసురుతుందని చెప్పొచ్చు.భారతదేశంలో 75 కోట్ల మందికిపైగా స్మార్ట్ ఫోన్ వినియోగదారులు ఉన్న కారణంగానే.. యాపిల్ పే సర్వీసుల్ని ఇక్కడ లాంఛ్ చేయాలని సంస్థ భావిస్తున్నట్లు సమాచారం. ఇంకా చాలా మంది విపరీతంగా డేటా కూడా వినియోగిస్తున్నారు. మన దేశంలో ఆండ్రాయిడ్ ఆధిపత్యం ఉన్నప్పటికీ.. కొంత కాలంగా యాపిల్ సంస్థ భారత్‌లో తన పరిధిని విస్తరిస్తోంది. ఇక్కడ రిటైల్ స్టోర్లను తెరుస్తుండటం సహా తయారీ కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తోంది. గురువారమే భారత్‌లో తన ఆరో స్టోరును ముంబైలో తెరిచింది. ఇంకా యాపిల్ పే అందుబాటులోకి వస్తే.. యాపిల్ వాచెస్, ఐఫోన్స్, ఐప్యాడ్, మ్యాక్స్‌కు మంచి గిరాకీ ఏర్పడనుంది. ప్రస్తుతం భారత స్మార్ట్ ఫోన్ విక్రయాల్లో యాపిల్ వాటా 10 శాతంగా ఉంది.ప్రస్తుతానికి భారత యూపీఐ మార్కెట్లో ఫోన్ పే, గూగుల్ పే హవానే నడుస్తోంది. వీటి ఉమ్మడి వాటానే 80 శాతానికిపైగా ఉంది. అత్యధికంగా ఫోన్‌పే మార్కెట్ వాటా 46-48 శాతం వరకు ఉంది. గూగుల్ పే మార్కెట్ వాటా 35 శాతం వరకు ఉన్నట్లు తెలుస్తోంది. సుమారు 7 శాతం వాటాతో పేటీఎం మూడో స్థానంలో ఉంది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# మా రాజీనామాలను ఆమోదించండి.. మండలి ఛైర్మన్‌కు వైసీపీ ఎమ్మెల్సీల విజ్ఞప్తి




అమరావతి :ఏపీ శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజుకు రాజీనామా చేసిన ఇద్దరు వైసీపీ ఎమ్మెల్సీలు కీలక విజ్ఞప్తి చేశారు. తమ పదవులకు తాము రాజీనామా చేశామని.. వాటికి ఆమోదం కల్పించాలని కోరారు. వైసీపీ చేసిన పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదుతో విచారణ చేపట్టిన మండలి ఛైర్మన్ మోషన్ రాజు ముందు.. ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్ హాజరై తమ వాదనలు వినిపించారు.ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఎమ్మెల్సీలు ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే రాజీనామా చేసిన ఇద్దరు ఎమ్మెల్సీలు తాజాగా తమ రాజీనామాలు ఆమోదించాలని శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజును కోరారు. ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, బల్లి కళ్యాణ్ చక్రవర్తిలు ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేశారు. అయితే ఈ ఇద్దరు ఎమ్మెల్సీలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారంటూ.. మండలి ఛైర్మన్‌కు వైసీపీ ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలోనే ఈ పార్టీ ఫిరాయింపులపై ఛైర్మన్ మోషేన్ రాజు విచారణ చేపట్టారు.వైసీపీ పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు .. ఇవాళ వేర్వేరుగా బల్లి కళ్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్‌లతో వేర్వేరుగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారి రాజీనామాలపై మోషేన్ రాజు వివరణ అడిగి తెలుసుకున్నారు. స్వతహాగా రాజీనామా చేశారా లేక ఎవరైనా ఒత్తిడి తీసుకువస్తే.. రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. అయితే తమపై ఎవరూ ఒత్తిడి తీసుకురాలేదని స్పష్టం చేశారు. అందుకే తక్షణమే తమ రాజీనామాలకు ఆమోదం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.మరోవైపు.. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన మరో ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ కూడా తన రాజీనామాను ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో మొత్తం ఐదుగురు ఎమ్మెల్సీలు రాజీనామాలు చేసిన నేపథ్యంలో.. మరో ఇద్దరు ఎమ్మెల్సీలను కూడా మండలి ఛైర్మన్ మోషేన్ రాజు విచారణ జరపాల్సి ఉంది. అయితే తాను వైసీపీ పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి సంవత్సరం అయిందని.. కానీ ఇంకా తన రాజీనామాను ఆమోదించడం లేదని జయమంగళం వెంకట రమణ.. ఇప్పటికే ఛైర్మన్ మోషేన్ రాజును కోరారు. బుధవారం మండలి ఛైర్మన్ ఎదుట విచారణకు హాజరైన జయమంగళం వెంకటరమణ.. జనసేన పార్టీ కండువా కప్పుకుని రావడం గమనార్హం.విచారణ తర్వాత అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడిన జయమంగళం వెంకటరమణ.. తన రాజీనామాను ఆమోదించాలని ఇప్పటికే పలుమార్లు కోరినా ఎందుకు ఆమోదం కల్పించడం లేదని మండలి ఛైర్మన్‌ను అడిగినట్లు చెప్పారు. ఇదే విషయంపై తాను గతంలో హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని గుర్తు చేశారు. తాను వైసీపీకి రాజీనామా చేసి.. అధికారికంగా జనసేన పార్టీలో చేరినట్లు తెలిపారు. అందుకే జనసేన కండువాతో విచారణకు హాజరైనట్లు చెప్పారు. ఛైర్మన్ ఎదుట ఇతర పార్టీ కండువా కప్పుకుంటే.. సస్పెండ్ చేయవచ్చని.. కానీ తన రాజీనామా విషయంలో మాత్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తాను ఛైర్మన్‌ను అడిగినట్లు జయమంగళం వెంకటరమణ తెలిపారు.

# తెలంగాణలో కొత్తగా 100 పబ్లిక్ స్కూళ్లు..



హైదరాబాద్: ప్రభుత్వ ఉద్యోగం కావాలి. కానీ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడానికి, సర్కారు బడుల్లో పిల్లలను చదివించడానికి వెనుకాడుతుంటారు. సౌలతులు ఉండవని, పాఠాలు సరిగా చెప్పరని.. ఇలా రకరకాల కారణాలు చెబుతుంటారు. ఈ పరిస్థితిని మార్చడానికి తెలంగాణ ప్రభుత్వం భారీ కసరత్తే చేస్తోంది. ఇప్పటికే తెలంగాణలోని సర్కారు దావఖానాల రూపురేఖలు మారాయి. ప్రభుత్వ హాస్పిటళ్లలోనే కార్పొరేట్‌కు దీటుగా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారు. అదే సమయంలో విద్యా రంగంలోనూ మంచి మార్పు దిశగా రేవంత్ రెడ్డి సర్కారు అడుగులేస్తోంది.తెలంగాణలోని 100 నియోజకవర్గాల్లో పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు కానున్నాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచే ఈ పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా, మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రభుత్వ పాఠశాల తరహాలోనే కొత్త స్కూళ్లను ఏర్పాటు చేయనున్నారు. వాస్తవానికి ప్రతి మండలంలో కనీసం రెండు స్కూళ్లను పబ్లిక్ స్కూళ్లుగా మార్చాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో మొదటి అడుగుగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేయనున్నారు.ఆరుట్లలో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన వస్తోంది. అధునాతన డిజిటల్ క్లాస్ రూమ్‌లు, ఆడుకోవడానికి విశాలమైన మైదానం, కంప్యూటర్ ల్యాబ్, మంచి బోధన సిబ్బందితోపాటు ఇతర వసతులను ఈ స్కూల్‌లో కల్పించారు. ప్రయివేట్ స్కూళ్ల తరహాలోనే ఇక్కడ కూడా ఇంగ్లీష్ మీడియంలో విద్యను బోధిస్తున్నారు. నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఇక్కడ అందుబాటులో ఉంది. అంతే కాదు బడికొచ్చే విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనంతోపాటు సాయంత్రం స్నాక్స్ కూడా అందిస్తున్నారు. విద్యార్థుల పురోగతి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థులను ఇంటి దగ్గర్నుంచి తీసుకెళ్లి, బడి వేళలు ముగిశాక ఇంటి దగ్గర దిగబెట్టేందుకు ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పిస్తున్నారు. దీంతో ఈ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపిస్తున్నారు. ఫలితంగా అడ్మిషన్లు 760 నుంచి 1600కి పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగులు సైతం తమ పిల్లలను ఈ బడికి పంపిస్తున్నారు.దీంతో ఆరుట్ల పబ్లిక్ స్కూల్ తరహాలోనే కొత్తగా వంద నియోజకవర్గాల్లో పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కోర్ అర్బన్ ఏకానమీ రీజియన్ (క్యూర్) పరిధిలో 12 ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాన్ని ఏడాదిలో పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో పేరొందిన విద్యా సంస్థలైన భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబి?్లక్ స్కూల్ తరహాలో.. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. క్యూర్ పరిధిలో 17 పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయాలని ఇప్పటికే నిర్ణయించగా.. 164 స్కూళ్లలో వసతుల కల్పనపైనా ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఈ పనుల విషయంలో ఏమాత్రం రాజీపడొద్దని సీఎం అధికారులకు సూచించారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు ఏఐ గురించి అవగాహన కల్పించాలని కూడా సీఎం ఆదేశించారు.కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకొని.. ప్రభుత్వాధికారులు గనుక చిత్తశుద్ధితో పని చేస్తే తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు కష్టమేమీ కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. టీపీఎస్‌లు అందుబాటులోకి వస్తే.. తల్లిదండ్రులకు ఏటా వేలాది రూపాయల ఫీజుల భారం తప్పుతుంది.

# మీరు వెళ్తారా? నన్నే వెళ్లమంటారా? అధికారులకు చంద్రబాబు అల్టిమేటమ్



అమరావతి :శ్రీకాకుళంలో డయేరియా వ్యాప్తి, రాజమండ్రిలో కల్తీ పాల ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం వంటి ఘటనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాగునీరు కలుషితం వల్ల శ్రీకాకుళంలో డయేరియా ప్రబలింది. రెండు రోజుల్లోనే డజన్ల కొద్దీ జనం అస్వస్థతకు గురై ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఇక, రాజమండ్రి ఘటన అందర్నీ కలచివేస్తోంది. ఈ క్రమంలో సీఎం గురువారం సమీక్ష నిర్వహించి, అధికారులకు ఆయన వార్నింగ్ ఇచ్చారు. ప్రజల మధ్యకు వెళ్తనే సమస్యలు తెలుస్తాయని అన్నారు.అధికారులు తీరుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాలో డయేరియా, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో పాలకల్తీ ఘటనలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఆకస్మిక తనిఖీలకు మీరు వెళ్తారా? నేను మొదలు పెట్టాలా?'అని వ్యాఖ్యానించారు. ఆఫీసుల్లో కూర్చుంటే వాస్తవాలు తెలియవని, క్షేత్రస్థాయిలో పర్యటించాలని అన్నారు."క్షేత్రస్థాయిలో ప్రజలను కలిసి మాట్లాడితే సమస్యలు తెలుస్తాయి. మీరు వెళ్లకుంటే నేను వెళ్లడం మొదలుపెడతా" అని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. రాజమండ్రిలో కల్తీ పాల ఘటనలో ఇప్పటి వరకూ ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. మరో 8 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. వీరికి చికిత్స కోసం ముంబయి నుంచి ఔషధాలను తెప్పించినట్టు పేర్కొన్నారు.ఇదిలా ఉండగా డయోరియా ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఆదేశాలు వెలువరించింది. కలుషితం కాని, సురక్షిత తాగునీరు సరఫరాకు మున్సిపల్ శాఖ నిర్దిష్ట ప్రమాణాలను జారీ చేసింది. ఈ మేరకు పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేశ్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణాలు, నగరాల్లో తాగునీరు కలుషితమైతే ఉపేక్షించేది లేదని, ఆయా మున్సిపల్ కమిషనర్లపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎప్పటికప్పుడు తాగునీటి పైపులైన్లు తనిఖీ చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.ఎక్కడైనా తాగునీటి పైపులైన్ డ్రైనేజీల గుండా వెళ్తున్నట్లయితే వెంటనే వాటిని మార్చాలని సూచించారు. డ్రైనేజీలను శుభ్రం చేయించడం, నీరు నిలవకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆయన మార్గనిర్దేశం చేశారు. తాగునీటి సరఫరాపై ఫిర్యాదులు, సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం 24 గంటలు పనిచేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశించారు. మున్సిపాలిటీల్లో మంచినీళ్ల సరఫరా, మురికి కాల్వల క్లీనింగ్‌లో అలసత్వం వహిస్తే ఇందుకు కమిషనర్లు, క్షేత్రస్థాయి సిబ్బందిని బాధ్యులను చేస్తామని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయి తనిఖీల్లో వార్డు,,శానిటేషన్ సెక్రటరీలు పాల్గొనాలని ఆదేశించారు.. తక్షణమే ఈ ఉత్తర్వులు అమలయ్యేలా చూడాలంటూ పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాలు జారీ చేశారు.

# తిరుమల శ్రీవారి తెప్పోత్సవాలు ప్రారంభం.. భక్తులకు ముఖ్యగమనిక, ఐదు రోజులు సేవలు రద్దు

అమరావతి : తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి సాలకట్ల తెప్పోత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. శ్రీ సీతా లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి విద్యుద్దీపాలు, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై దర్శనం ఇచ్చారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామివారు పుష్కరిణిలో తెప్పపై ఆశీర్వదించారు. ప్రతి ఏటా ఏడాది 5 రోజుల పాటు తెప్పోత్సవాలు నిర్వహిస్తున్నారు. తెప్పోత్సవాల కారణంగా ఐదు రోజుల పాటూ ఆర్జిత సేవల్ని టీటీడీ రద్దు చేసింది.తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు గురువారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. విద్యుద్దీపాలు, పుష్పాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి దర్శనమిచ్చారు. ముందుగా సాయంత్రం 6 గంటలకు శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీ రామచంద్రుని ఉత్సవమూర్తుల ఊరేగింపు మొదలైంది. ఆలయ నాలుగు మాడ వీధుల గుండా పుష్కరిణి వద్దకు చేరుకుంది. తొలిరోజు శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామివారు పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు తిరిగి భక్తులను ఆశీర్వదించారు. వేదం, గానం, నాదం మధ్య తెప్పోత్సవం వేడుకగా జరిగింది.తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిఆలయంలో ప్రతీ ఏడాది ఘనంగా నిర్వహించే ఐదు రోజుల తెప్పోత్సవాలను "తెప్ప తిరునాళ్లు"గా పిలుస్తారు. ఈ సందర్భంగా శ్రీవారు స్వామి పుష్కరిణిలో అలంకరించిన తెప్పలపై విహరిస్తూ భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. జీవన సాగరంలో మునిగిపోకుండా భక్తులను రక్షించే దైవానుగ్రహానికి ఇది ప్రతీకగా భావిస్తారు. తెప్ప అనగా పడవ, ఓడ. ఓడలో సుఖాశీనులైన శ్రీవారిని కోనేటిలో విహారం చేయించడాన్నే తెప్పోత్సవం అంటారు. తిరుమలలో తెప్పోత్సవాలు అత్యంత ప్రాచీనకాలం నుండి జరుగుతున్నాయని తెలుస్తోంది. ప్రతి సంవత్సరం ఫాల్గుణ / చైత్ర మాసాల్లో (ఫిబ్రవరి--మార్చి) ఏకాదశి నుంచి పౌర్ణమి వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి.శ్రీ సాళువ నరసింహరాయలు క్రీ.శ 1468లో పుష్కరిణి మధ్యలో నీరాళి మండపాన్ని నిర్మించి తెప్పోత్సవాలకు అనువుగా తీర్చిదిద్దారు. ఆయన కుమారుడు పెద్ద తిరుమలయ్య పుష్కరిణి పునరుద్ధరణ చేపట్టి, స్వామి పుష్కరిణి -- వరాహ పుష్కరిణిలను వేరు చేసినట్లు శాసనాల్లో పేర్కొనబడింది. క్రీ.శ.15వ శతాబ్దానికి చెందిన శ్రీ తాళ్లపాక అన్నమయ్య తిరుమల తెప్పోత్సవాలను గొప్పగా కీర్తించారు. మధ్యలో కొంతకాలం విరామం వచ్చినప్పటికీ, 1921లో తిరిగి ఈ ఉత్సవాలు పునరుద్ధరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. తిరుమల శ్రీవారి తెప్పోత్సవాల కారణంగా ఫిబ్రవరి 26,27 తేదీల్లో సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది.ఫిబ్రవరి 28న, మార్చి 01, 02వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దు చేసినట్లు తెలిపారు.



తెప్పోత్సవాలు మార్చి 2వ తేదీ వరకు కొనసాగనున్నాయి.మార్చి నెలలో తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో జరుగనున్న పలు విశేష ఉత్సవాలు ఇలా ఉన్నాయి. మార్చి 3న చంద్రగ్రహణం సందర్భంగా శ్రీ గోవింద రాజస్వామి ఆలయం మూత. మార్చి 5న ఉత్తరా నక్షత్రం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరిస్తారు. మార్చి 6, 13, 20వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఆలయ మాడవీధుల్లో శ్రీ ఆండాళ్ అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. మార్చి 15న శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని సాయంత్రం 6 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.మార్చి 16న శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉగాది సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం. మార్చి 19న ఆలయంలో ఉగాది ఆస్థానం. మార్చి 24న రోహిణి నక్షత్రాన్ని పురస్కరించుకుని సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ పార్థసారథి స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయమిస్తారు. మార్చి 26 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పంగుణి ఉత్తర ఉత్సవం. మార్చి 27న శ్రీరామ నవమి.:

# డ్వాక్రా మహిళల వినూత్న ఆలోచన.. పాత చీరలతో సంచులు, ఐడియా అదిరిపోయింది



అమరావతి :పాత చీరలతో వినూత్న ఆలోచన చేశారు మహిళలు. ఇంట్లో పక్కన పడేసే చీరలతో సంచులు తయారు చేస్తున్నారు. ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన మెప్మా మహిళలు ఇలా వినూత్నంగా ఆలోచించారు. ప్లాస్టిక్, పాలిథిన్ సంచుల బదులుగా ఇలా చీరలతో తయారు చేసిన సంచుల్నిఉపయోగిస్తే పర్యావరణానికి ఎంతో మేలు చేసినట్లు అవుతుందని చెబుతున్నారు. తక్కువ ఖర్చుతో ఇలా క్లాత్ సంచుల్ని తయారు చేస్తున్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాయి. కాలుష్యాన్ని అరికట్టేందుకు ముఖ్యంగా పాలిథిన్, ప్లాస్టిక్‌లను నిషేధించాయి. ప్రస్తుతం ప్లాస్టిక్, పాలిథిన్ సంచుల స్థానంలో క్లాత్, పేపర్ సంచుల్ని ఉపయోగిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా డ్వాక్రా మహిళలు కూడా వినూత్న ఆలోచన చేశారు. క్లాత్ సంచుల తయారీపై వీరంతా ఫోకస్ పెట్టారు.. అది కూడా చాలా తక్కువ ఖర్చుతోనే. డ్వాక్రా మహిళలు పాత చీరలను ఉపయోగించి సంచులు తయారు చేస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన మెప్మా మహిళలు ఈ వినూత్న ఆలోచనతో ప్రశంసలు అందుకున్నారు. పాతచీరలతో కొత్త సంచుల్ని తయారు చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్‌ను వాడొద్దని అధికారులు పదే, పదే చెబుతున్నారు. అయినా సరే చాలామంది పట్టించుకోవడం లేదు. చాలామంది వ్యాపారులు, షాపులు నిర్వహించేవారు ప్టాస్టిక్ కవర్లను ఉపయోగిస్తున్నారు. ప్రకాశం జిల్లాలోని ఒంగోలు సహా పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఇంకా షాపుల్లో పాలిథిన్ కవర్లు ఉపయోగిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ మేరకు అధికారులు, ప్రతిజా ప్రతినిధులు కూడా ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గతంలో చీమకుర్తిలో ఇటీవల నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మెప్మా మహిళలు పాత చీరలతో సంచులు తయారు చేస్తున్నారు. మొత్తం 10 గ్రూపుల మహిళలు ఇలా పాత చీరలతో సంచులు తయారు చేసి ప్రదర్శనకు ఉంచారు. వీటిని ఉచితంగా పంపిణీ చేశారు. ఒక్క చీరతో ఏకంగా పది సంచులు తయారు చేయొచ్చంటున్నారు. ఈ సంచులతో సరుకులు, కూరగాయలు వంటివి తెచ్చుకోవచ్చు. మెప్మా మహిళలు పాత కాటన్ చీరల్ని ఇలా సంచులుగా తీర్చిదిద్దారు. ఈ సంచులు తక్కువ ఖర్చుతో తయారు చేయొచ్చని.. పర్యావరణానికి కూడా మంచింది అంటున్నారు. ఈ సంచుల తయారీని ప్రోత్సహిస్తే బావుంటుంది అంటున్నారు.. డ్వాక్రామహిళలకు కూడా ఉపాధి కల్పించొచ్చు అంటున్నారు. ఆ దిశగా ఆలోచన చేయాలి అంటున్నారు.

# Most Liquor Consuming States: Where's AP And Telangana?



It is an established precedent that Andhra Pradesh and Telangana are two of the highest liquor consuming states in India. And now let us have a look at the volume of numbers associated with the same.The latest Per Capita IMFL Comparison for FY 2024 to 2025 shows interesting trends, especially for Andhra Pradesh and Telangana. Telangana stands out with 3.71 crore liquor cases sold for a population of 3.9 crore. This comes to 0.95 cases per person, which is one of the highest figures among large states. It is second only to Karnataka, which recorded 1.01 cases per person with 6.88 crore cases sold.Andhra Pradesh also shows strong numbers. The state sold 3.55 crore cases for a population of 4.9 crore, resulting in 0.72 cases per person. While this is lower than Telangana, it is still higher than the national average of 0.28 cases per person. This shows that both Telugu states are well above the national average in per capita liquor consumption. Compared to them, Tamil Nadu reported 0.83 cases per person, and Kerala recorded 0.64. Maharashtra and Uttar Pradesh are much lower at 0.22 and 0.10 respectively, despite having large populations.Interestingly, Chandiga rh has the highest figure overall at 1.39 cases per person, but it is a small Union Territory with a limited population.Overall, Telangana ranks among the top consuming states, while Andhra Pradesh also maintains a significantly high position compared to many other major states in India.

# What's Up? Indian IT King Asks To Use AI!

One of the largest IT companies across the globe and the biggest IT exporter in the country, TCS has done something very interesting as the company has asked employees to start working on AI tools for better productivity.Incidentally, India's largest IT company, Tata Consultancy Services, has officially asked its employees to actively use artificial intelligence tools in their daily work.The message was delivered by CEO K Krithivasan during a recent technology forum organised by Nasscom in Mumbai.The company has encouraged staff to go beyond basic use of AI and learn how to build strong AI based solutions for clients.Employees have been told to suggest AI methods even if it reduces the time and cost of projects, which could temporarily affect company revenue. The leadership believes that in the long run, this approach will make the company stronger and more competitive.TCS management said AI should not be seen as a threat to jobs. Instead, it should be viewed as a tool that can improve productivity and create new opportunities.The company wants its workforce to adapt quickly as clients around the world are demanding faster and smarter technology solutions.This announcement shows how serious large IT firms are about AI adoption. It also signals that the future of the IT industry will depend heavily on how well employees learn and use artificial intelligence in real projects.

# News Flash: US Governor Asks To End H1B Visas!

It is already known that the United States authorities have started to move gradually away from the H1B Visa permits. It has now reached a point where when governors and public representatives have started to openly address the same.Ron DeSantis has ordered public universities in Florida to stop using H one B visas for hiring foreign workers.He said recent audits showed that some universities hired foreign nationals, including people from China, for public policy and research roles. He argued that these jobs should go to Americans and said, “We can do it with Americans. ”This decision can affect the Indian population in a big way. Indians are the largest group of H one B visa holders in the United States.Many Indian professionals work as professors, researchers, and technical experts in American universities. If Florida universities stop hiring through the H one B program, Indian scholars may lose job opportunities in that state.Indian students who plan to study in Florida and later work there could also be affected. Some may choose other states where hiring rules are more flexible. Over time, this could reduce the number of Indian professionals working in



Florida's education system.There may also be financial impact. Many Indian families invest heavily in education abroad. If work opportunities reduce, students may think twice before choosing certain universities. However, this order currently applies only to Florida's public universities. Other states may continue hiring foreign talent under existing visa rules.

# Gold Smuggling Case: Actress Enters ED Chargesheet!



In what could be considered an extremely challenging situation, a South Indian actress is finding herself in deep trouble after getting caught in a Gold smuggling case.The Enforcement Directorate has filed a detailed chargesheet against Kannada actress Ranya Rao in connection with a ?102.55 crore gold smuggling and money laundering case.According to officials, more than 127 kilograms of gold was allegedly smuggled into the country through illegal channels. Investigators claim that the gold was brought in as part of a planned operation and later sold or moved through different financial routes to hide its true source.The agency believes that the money earned from these activities was layered and invested in various assets to make it appear legal.Under the provisions of the Prevention of Money Laundering Act, authorities have attached assets worth ?34.12 crore. These include properties and other financial investments that are suspected to be linked to the proceeds of crime. Officials say the attachment is provisional and subject to confirmation by the court.The chargesheet reportedly includes financial documents, bank transaction details, witness statements, and other material evidence gathered during the investigation. The case has attracted major public attention due to the large quantity of gold involved and the high value of the alleged operation. Further legal proceedings will now take place in court.


# How Sweepers In Hyderabad Earning 2L/Month?

The greater Hyderabad municipal Corporation is one of the largest municipal bodies in the country. In accordance with this salary, expenditures for the municipality workers is also very standard. But the latest developments are suggesting that municipality workers are earning pretty significantly in Hyderabad now.According to a report, the monthly salary and pension burden of the Telangana government has increased sharply over the last decade.When the state was formed in 2014, the combined monthly payout towards salaries and pensions was said to be around Rs 1500 crore. Today, that figure has reportedly touched nearly Rs 6000 crore per month, showing almost a fourfold rise.The report highlights some striking salary figures. In the power sector, senior chief engineers working in state run electricity companies are said to be drawing salaries that can go up to around Rs 7 lakh per month at the top level.At the same time, certain long serving sanitation workers, after multiple pay revisions and allowances, are reportedly earning close to Rs 2 lakh per month.Officials have explained that repeated pay revisions over the years are one of the



main reasons behind this surge. Several departments, especially in the power sector, have seen periodic hikes that significantly pushed up the fixed salary structure.The rising wage bill has now triggered discussions about financial sustainability. While government jobs in the state have become very attractive, questions are being raised about how the administration will manage this growing monthly commitment in the long run.

# Apple Pay In India: Will It Really Work?




India is increasingly moving towards digital transactions and banking options in the recent times as we are witnessing a big surge in UPI payments. In this context, Apple is coming up with its trademark payment platform, Apple Pay in India starting very soon.Apple Pay is likely to enter India by mid 2026, but the big question is whether it can truly succeed in a market already dominated by strong local players.In India, digital payments are almost equal to UPI. Platforms like PhonePe, Google Pay, and Paytm already have massive user bases. They are deeply connected to UPI, widely accepted by small shops, street vendors, malls, and online platforms. For most Indians, scanning a QR code through these apps has become a daily habit.Apple Pay may face challenges because India is a price sensitive market. Only a small percentage of smartphone users own iPhones. Since Apple Pay works only within the Apple ecosystem, its reach will be limited compared to Android based apps that dominate the country.However, Apple Pay could still find success in premium urban segments. Metro cities like Mumbai, Hyderabad, and Bengaluru have a growing base of iPhone users.Apple's strong focus on security and privacy may attract high income customers who prefer seamless and secure transactions.Another key factor will be how well Apple integrates with UPI. If Apple Pay fully supports UPI and offers cashback or rewards, it could gain traction faster.Overall, Apple Pay may not replace existing leaders, but it can carve out a profitable niche among premium users in India.

# Indian Origin Daughter Killed Daughter in U.S: What Autopsy Said?


The recent case in involving an Indian origin Doctor Who is facing allegations of killing her own daughter in the United States has led to several speculations and there is some social media. Now the police authorities have established a set of crucial evidence in this context.A shocking case has come to light involving an Indian origin doctor in the United States. Dr Neha Gupta, a 37 year old pediatrician who was working in Oklahoma City, has been charged with the murder of her four year old daughter, Aria Talathi.The incident took place in June 2025 at a rented property in El Portal. According to police, Gupta called emergency services claiming that she found her daughter at the bottom of a swimming pool and that she did not know how to swim.In the 911 call recording that was later released, she can be heard telling the dispatcher that she tried to save her child but was unable to do so.However, investigators say the medical findings tell a different story. The autopsy reportedly showed no water in the child's lungs or stomach, which raised serious doubts about drowning. Doctors also found injuries around the mouth and face that suggested possible smothering.Authorities believe the drowning may have been staged to cover up the crime. Reports also mention that Gupta and the child's father were involved in a custody dispute at the time.She was later arrested and charged with second degree murder in Miami Dade County. The case has deeply shocked the Indian community and many others across the country.

# New Headache To Indian Students: Last Minute H1B Problems!




Indian students in the United States have already been facing several problems regarding the visa policies and work permits. Now this has reached a new degree of torment as H1B visa allocations are being altered in the last minute.A recent report highlights the growing problem of H1B sponsorship withdrawals that are affecting many F1 students working on OPT in the United States.In the case discussed, an employer had promised to sponsor an employee for an H1B visa but later decided not to file the petition. The employee had trusted this promise and turned down other job options, which left them in a difficult position. Immigration experts say that verbal promises from employers do not offer legal protection. Unless sponsorship terms are clearly written in a contract, companies are not legally forced to proceed with filing. Many firms are becoming more careful about H1B filings due to rising costs, strict wage rules, and increased scrutiny from authorities like the USCIS.For students on OPT, this situation can create serious stress. If the H1B petition is not filed, they must continue on valid OPT status or quickly find another employer willing to sponsor them. If their OPT period ends without a new plan, they may have to leave the country.The report serves as a warning for international students to secure written confirmation before depending on visa sponsorship promises. Careful planning and legal awareness are essential to avoid sudden immigration problems.

# What's Happening? 4000 Employees Fires, Stocks Go Up!




Something pretty significant is happening in the global job market as companies have started to fire their employees at an aggravated pace. Here we have another one such incident involving a leading company and let us have a look at the story.Financial technology company Block Inc. has announced that it is cutting more than 4,000 jobs across the company. This is one of the biggest layoffs in its history. The decision was taken by CEO Jack Dorsey, who said the move is part of a major restructuring plan.The company explained that the layoffs are not because of losses. In fact, Block is still financially stable.However, the company wants to become leaner and more efficient. A big reason for this decision is the growing use of artificial intelligence. According to Dorsey, who founded Twitter earlier, AI tools are now able to handle many tasks that were earlier done by employees. Because of this, the company feels it can operate with a smaller team.Employees who are losing their jobs will receive compensation. Reports say affected staff will get several weeks of salary as severance pay, along with other benefits depending on their service period and country.After the announcement, the company's stock price went up sharply. Investors seem to believe that the restructuring and focus on AI will help the company grow faster in the future.Industry experts say more companies may take similar steps as AI technology continues to develop and change the workplace.

# Finally, Kavitha Gets Clean Chit In Liquor Case!



In an extremely positive development for Kalvakuntla Kavitha, she has received a favourable judgement at the CBI court in connection with the Delhi liquor scam case today.The Rouse Avenue Court has given a clean chit to Kavitha in the Delhi liquor policy case, dismissing all charges filed by the CBI against her. The CBI Special Court Judge Jitender Singh issued orders striking down the charges, stating that there is no evidence to prove wrongdoing by Kavitha or the 23 other accused in the case.In a significant development, the court observed that the investigation failed to establish any clear link between Kavitha and the alleged irregularities in the liquor policy matter. The judge noted that mere allegations and statements without solid proof cannot be the basis for continuing criminal proceedings.The case had attracted widespread political attention, with several leaders and parties reacting strongly over the past months. However, with the dismissal of charges, Kavitha and the other accused have received major legal relief.Legal experts say that the court's decision highlights the importance of credible evidence in high profile cases. Without proper documentation or direct proof, the prosecution's arguments were found insufficient to proceed further.With this order, the case against Kavitha, at least in this phase, comes to an end, bringing temporary closure to a controversy that had remained in the spotlight for a long time.







## విండీస్ బ్యాటర్లకు టీమిండియా బౌలర్ తండ్రి శాపనార్థాలు..!



టీ20 వరల్డ్ కప్ సూపర్ 8 చివరి దశకు చేరుకుంటోంది. ఇప్పటికే దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ వరుస విజయాలతో సెమీస్ బెర్తుల్ని ఖరారు చేసుకున్నాయి. ఇక సూపర్ 8లోని రెండు గ్రూపుల నుంచి తలో జట్టు సెమీస్ కు చేరాల్సి ఉంది. వీటి కోసం గట్టి పోటీ నెలకొంది. తాజాగా జింబాబ్వేపై ఘన విజయంతో భారత్ తమ సెమీస్ అవకాశాల్ని మెరుగుపర్చుకు ంది. ఇక మార్చి 1న జరిగే పోరులో విండీస్ ను ఓడిస్తే చాలు సెమీస్ కు చేరినట్లే. ఈ నేపథ్యంలో విండీస్ బ్యాట్స్ మెన్ దూకుడుకు టీమిండియా బౌలర్లు అడ్డుకట్ట వేయగలిగితే చాలు మ్యాచ్ మనదే, సెమీస్ బెర్తూ మనదే అని టీమిం డియా అభిమానులు కోరుకుంటున్నారు. ఇలాంటి సమయంలో విండీస్ బ్యాట్స్ మెన్ బౌండరీల వర్షంపై టీమిండియా పేసర్ అర్ష్ దీప్ సింగ్ తండ్రి దర్శన్ సింగ్ తాజాగా శాపనార్థాలు పెట్టాడన్న ఓ వార్త బయటికి వచ్చింది. హోటల్ రూమ్ లో కూర్చుని తాజాగా దక్షిణాఫ్రికాతో మ్యాచ్ లో విండీస్ బ్యాట్స్ మెన్ బౌండరీలు కొడుతుంటూ వాటిని చూసి తట్టుకోలేక అర్ష్ దీప్ తండ్రి ఇలా శాపనార్థాలు పెట్టాడట.హోటల్ రూమ్ లో తమ కుటుంబం అంతా కూర్చుని దక్షిణాఫ్రికా, విండీస్ మ్యాచ్ చూశామని తాజాగా అర్ష్ దీప్ వెల్లడించాడు. ఈ సందర్భంగా విండీస్ బ్యాట్స్ మెన్ దక్షిణాఫ్రికా బౌలర్లపై బౌండరీలతో విరుచుకుపడుతుంటే తన తండ్రి తిట్ల వర్షం అందుకున్నాడని, తాను జోక్యం చేసుకుని తన తండ్రిని శాంతింపజేసినట్లు అర్ష్ దీప్ వెల్లడించాడు. క్రికెట్ ను క్రికెట్ లా చూడమని, కేవలం దక్షిణాఫ్రికా గెలవాలని మాత్రమే ప్రార్థించమని తాను తండ్రికి చెప్పినట్లు టీమిండియా పేసర్ తెలిపాడు. ఈ మ్యాచ్ లో విండీస్ పై దక్షిణాఫ్రికా గెలుపుతో భారత్ సెమీస్ అవకా శాలు మెరుగుపడ్డాయి. అలాగే జింబాబ్వేతో విజయంతో ఊపుమీదున్న భారత్.. ఇక విండీస్ పై అదే ఊపు కొనసాగిస్తే సెమీస్ బెర్తు దక్కించుకోవడం ఖాయంగా ఉంది.

## భారత్ - వెస్టిండీస్ మ్యాచ్ వర్షంలో కొట్టుకుపోతే సెమీస్ చేరేదెవరు, లెక్క క్లియర్..!

టీ20 ప్రపంచ కప్ లో సెమీస్ లోకి టీమిండియా అడుగు పెడుతుందా లేదా అనేది ఇంకా సస్పెన్స్ గానే ఉంది. జింబాబ్వే పైన గెలిచినా... టీం ఇండియా వెస్టిండీస్ తో తల పడాల్సి ఉంది. సెమీస్ చేరేందుకు రెండు జట్లకు ఇది డూ ఆర్ డై మ్యాచ్. సూపర్– 8 పాయింట్ల పట్టికలో జింబాబ్వేతో గెలుపు తరువాత టీమిండియా మూడో స్థానంలో ఉంది. కోల్ కతా మ్యాచ్ లో గెలిస్తే ఎలాంటి సమస్య లేకుండా సెమీస్ చేరుతుంది. మారుతున్న వాతావరణంతో వర్షం కురిచి మ్యాచ్ రద్దయితే.. సెమీస్ ఛాన్స్ ఎవరికి.. అసలు లెక్క ఏంటి..జింబాబ్వే పైన టీమిండియా విజయం సాధించింది. గెలిచి పాయింట్లు పెరిగినా... కావాల్సిన రన్ రేటు మాత్రం రాలేదు. బ్యాటర్లు వీర విహారం చేసినా.. బౌలర్లు జింబాబ్వే బ్యాటర్ల నియంత్రణలో సక్సెస్ కాలేదు. ఫలితంగా రన్ రేటు పెంచుకోవాల్సి ఉన్నా... కావాల్సినంతగా రాలేదు. ఇక, మార్చి 1న కోల్ కతాలో జరిగే మ్యాచ్ టీం ఇండియా – వెస్టిండీస్ రెండు జట్లకు డూ ఆర్ డై గా మారింది. గెలిచిన జట్టు సెమీస్ చేరుతుంది. జింబాబ్వేతో మ్యాచ్ లో భారత్ బౌలర్ల ఆట తీరు చూసిన తరువాత భీకరమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న వెస్టిండీస్ తో మ్యాచ్ వేళ సందేహాలు మొదలయ్యాయి. విండీస్ లో ఓపెనర్ దగ్గర నుంచి చివరి వరకు అందరూ బంతిని బౌండరీకి పంపేందుకు వచ్చాం అనే విధంగా ప్రపంచ కప్ లో ఆడుతున్నారు. మరి.. వీరిని నియంత్రించేందుకు గంభీర్ – సూర్య కాంబో ఏం ప్లాన్ చేస్తారు.. బౌలర్లను ఎలా సమాయత్తం చేస్తారనేది విండీస్ తో మ్యాచ్ వేళ అసలైన పరీక్షగా మారుతోంది. బూమ్రా.. వరుణ్ చక్రవర్తి వికెట్లు తీయటంలో వారి వ్యూహాలు ఫలించటం లేదు. దీంతో.. టీం పైన ఒత్తిడి పెరుగుతోంది.ఇక.. కోల్ కతా మ్యాచ్ లో భారత్ గెలిస్తే రన్ రేటుతో సంబంధం లేకుండా సెమీస్ చేరుతుంది. అదే విధంగా వెస్టిండీస్ గెలిస్తే సెమీస్ బెర్తు ఖాయం అవుతుంది. భారత్ అప్పుడు టోర్నీ నుంచి సూపర్ – 8 దశలోనే నిష్క్రమించాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 26న జరిగిన మ్యాచులు భారత జట్టుకు కలిసొచ్చాయి. మొదట జరిగిన మ్యాచ్‌లో సౌతాఫ్రికా జట్టు వెస్టిండీస్‌ను ఓడించడంతో టీమిండియాకు రూట్ క్లియర్ అయ్యింది. ఆ తర్వాత భారత్ తన వంతుగా జింబాబ్వేను చిత్తు చేసి 2 పాయింట్లను తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం గ్రూప్–1లో భారత్, వెస్టిండీస్ రెండు జట్లూ రెండేసి మ్యాచులు ఆడి, చెరో విజయం (2 పాయింట్లు)తో సమానంగా ఉన్నాయి. దీనివల్ల ఆదివారం (మార్చి 01) జరగబోయే భారత్ వర్సెస్ వెస్టిండీస్ మ్యాచ్ ఒక క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌గా మారిపోయింది. అయితే, కోల్‌కతాలో వాతావరణం మారుతోంది. ఈ కీలక మ్యాచ్ కు వర్షం అడ్డంకిగా మారితే కనీసం 5 ఓవర్లు ఆడితేనే ఫలితం వస్తుంది. అదీ సాధ్యం కాకుంటే రన్ రేటు ప్రకారం విజేతను డిసైడ్ చేస్తారు. ప్రస్తుతం భారత్ రన్ రేటు –0.100 గా ఉండగా.. వెస్టిండీస్ రన్ రేట్ 1.791గా ఉంది. దీంతో విండీస్ కు రూట్ క్లియర్ అవుతుంది. దీంతో.. వర్షం లేకుండా.. భారత్ అన్ని రంగాల్లో రాణిస్తే.. సెమీస్ బెర్తు ఖాయం చేసుకుంటుంది.

# పాన్ సౌత్ రేస్‌లో కయాదు.. గేమ్ ఛేంజర్‌గా ది ప్యారడైజ్?



సౌత్ సినీ పరిశ్రమలో వేగంగా ఎదుగుతున్న యంగ్ హీరోయిన్లలో కయాదు లోహర్ కూడా ఒకరు. రీసెంట్ గా ఆమె తన కెరీర్ ను మలచుకుంటున్న విధానం ప్రత్యేకంగా నిలుస్తోంది. అందులో భాగంగానే టాలీవుడ్‌లో కయాదు ఫ్యూచర్ ను డిసైడ్ చేసే సినిమాగా ది ప్యారడైజ్ రాబోతుంది. నేచురల్ స్టార్ గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాని నటిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమా సక్సెస్ అందుకుంటే, కయాదు లోహర్ కు తెలుగులో అది గేమ్ ఛేంజర్ అవుతుందనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి.కయాదు ఇప్పటికే టాలీవుడ్‌లో తన టాలెంట్ ను చూపించినప్పటికీ, ఒక స్ట్రాంగ్ కమర్షియల్ హిట్ మాత్రం ఆమెకు దక్కాల్సి ఉంది. ఇలాంటి టైమ్‌లో ది ప్యారడైజ్ ఆమెకు కీలక పరీక్షగా మారింది. నాని సినిమాలు సాధారణంగా కంటెంట్ ఆధారంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. ఈ సినిమా కూడా అదే రీతిలో సక్సెస్ అయితే, కయాదుకు టాలీవుడ్‌లో మరిన్ని అవకాశాలు రావడం ఖాయం. మరీ ముఖ్యంగా యంగ్ హీరోల సరసన, మిడ్‌రేంజ్ బడ్జెట్ చిత్రాల్లో ఆమె పేరు పరిశీలనలోకి వచ్చే అవకాశం ఉంది.ఇదిలా ఉంటే, కయాదు కేవలం తెలుగు భాషకే పరిమితం కాలేదు. సౌత్ ఇండస్ట్రీల్లో ఆమె వరుస సినిమాలకు సైన్ చేస్తూ కెరీర్లో ముందుకు దూసుకెళ్తున్నారు. ఇప్పటికే ఆమె చేతిలో ఉన్న మలయాళ సినిమాలు పల్లిచట్టాంబి, ఐ యామ్ ది గేమ్, తారమ్ మంచి ఆసక్తిని రేకెత్తిస్తుండగా, తమిళంలో ఇదయమ్ మురళి, ఇమ్మోర్టల్ తో పాటూ శింబు49 సినిమాలో కూడా అవకాశం దక్కించుకోవడం ఆమె క్రేజ్ కు అద్దం పడుతుంది. భాషలకు అతీతంగా కయాదు అవకాశాలు అందుకోవడం ఆమె కెరీర్ ప్లానింగ్ విషయంలో ఎంత క్లారిటీగా ఉందనేది తెలియచేస్తోంది.ఈ పరిణామాల మధ్య, కయాదు లోహర్ స్టార్ రేస్‌లోకి అడుగుపెడుతున్నదనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. యంగ్ బ్యూటీగా ప్రారంభమైన ఆమె కెరీర్ జర్నీ, ఇప్పుడు పాన్ సౌత్ స్థాయికి చేరువవుతోంది. వరుసగా మల్టీలాంగ్వేజ్ ప్రాజెక్టులు చేయడం ద్వారా విభిన్న ప్రేక్షక వర్గాలకు చేరువ కావాలనే లక్ష్యంతో కయాదు ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా కంటెంట్‌కు ప్రాధాన్యమున్న సినిమాలను ఎంచుకోవడం ఆమెకు కలిసొచ్చే అంశంగా మారొచ్చు.అయితే, ఈ మొత్తం ప్రయాణంలో ది ప్యారడైజ్ రిజల్ట్ కయాదుకి ఎంతో కీలకం. ఈ సినిమా సక్సెస్ సాధిస్తే, టాలీవుడ్‌లో ఆమె స్థానం మరింత బలపడుతుంది. అదే సమయంలో ఇతర భాషల్లో చేస్తున్న సినిమాల రిజల్ట్స్ కూడా ఆమె మార్కెట్‌ను ప్రభావితం చేస్తాయి. సరైన సమయంలో సరైన ప్రాజెక్టులు ఎంచుకుంటే, కయాదు లోహర్ సౌత్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా నిలిచే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆమె కెరీర్ ఒక కీలక మలుపు వద్ద నిలిచింది. ఈ దశను కయాదు ఎలా మలుచుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

# మోషన్ క్యాప్చర్ టెక్నాలజీతో టాప్-5 సౌత్ డైరెక్టర్స్ ఆట



ఒకప్పుడు కేవలం హాలీవుడ్ లో మాత్రమే మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ అందుబాటులో ఉంది. కానీ ఇప్పుడు ప్రపంచంలోని చాలా ప్రాంతీయ భాషల ఫిలింమేకర్స్ దీనిని సమర్థంగా ఉపయోగించుకోవడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా భారతదేశంలో ఈ సాంకేతికతతో పని చేస్తున్న దర్శకుల సంఖ్య అమాంతం పెరుగుతోంది.దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి ఆర్.ఆర్.ఆర్ కోసం దీనిని ఉపయోగించారు. ప్రస్తుతం –వారణాసి– సినిమా కోసం వాడుతున్న మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ టాలీవుడ్‌లో హాట్ టాపిక్. ఇటీవల అన్నపూర్ణ స్టూడియోస్‌లో దేశంలోనే అత్యంత అధునాతనమైన ఏ అండ్ ఎం మోకాప్ లాబ్ ను జక్కన్న ప్రారంభించారు. అయితే ఈ సాంకేతికతను ఉపయోగించుకోవాలంటే, దానిపై ముందే అవగాహన అవసరం.ఇది నటుల కదలికలను ముఖ కవళికలను సెన్సార్ల ద్వారా రికార్డ్ చేసి వాటిని డిజిటల్ క్యారెక్టర్లకు అన్వయించే సాంకేతికత. ఉదాహరణకు జేమ్స్ కామెరూన్ –అవతార్– సినిమాలో నవి పాత్రలు, ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్ లో చింపాంజీలు ఈ టెక్నాలజీతోనే సృష్టించినవే. రాజమౌళి –వారణాసి–లో మహేష్ బాబు చేసే కొన్ని అడ్వెంచర్ సీక్వెన్స్‌లను, ఇతర గ్రహాలకు లేదా పౌరాణిక పాత్రలైన జంతు జీవజాలాలకు సంబంధించిన సీన్లను ఈ ల్యాబ్‌లోనే మోషన్ క్యాప్చర్ విధానంలో షూట్ చేసినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం సెట్స్ పై ఉన్న ఇతర దర్శకులలో నాగ్ అశ్విన్, అట్లీ, ప్రశాంత్ నీల్, వశిష్ఠ కూడా మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని సద్వినియోగం చేస్తున్నారు. కల్కి 2898 AD – సీక్వెల్ కోసం నాగ్ అశ్విన్ ఈ సాంకేతికతను విరివిగి ఉపయోగిస్తున్నారు. కల్కి మొదటి భాగంలోనే మోషన్ క్యాప్చర్ వాడారు. ముఖ్యంగా అమితాబ్ బచ్చన్ పాత్రను యంగ్‌గా చూపించడానికి.. మరికొన్ని విజువల్స్ కోసం దీనిని ఉపయోగించారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న –కల్కి 2– కోసం నాగ్ అశ్విన్ మరింత అధునాతన మో కాప్ ), అలాగే AR (ఆగ్యుమెంటెడ్ రియాలిటీ) టూల్స్ వాడుతున్నారు.అల్లు అర్జున్ – అట్లీ కాంబో మూవీ ఒక ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ కథతో రూపొందుతోంది. అల్లు అర్జున్ – అట్లీ ఇటీవల లాస్ ఏంజెల్స్‌లోని లోలా ఎఫ్‌ఈ, స్పెక్ట్రల్ మోషన్ వంటి స్టూడియోలను సందర్శించారు. ఇందులో డీ–ఏజింగ్ అంటే వయస్సు ను తగ్గించి చూపడం, కొన్ని వింత జీవుల సృష్టి కోసం మోషన్ క్యాప్చర్ వాడుతున్నట్లు సమాచారం. ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతున్న –డ్రాగన్– సినిమా కోసం ప్రశాంత్ నీల్ ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్నారు. ఇందులో కూడా విజువల్ ఎఫెక్ట్స్, మోషన్ క్యాప్చర్ పాత్ర కీలకం కానుంది. మెగాస్టార్ చిరంజీవి –విశ్వంభర– చిత్రం కోసం దర్శకుడు వశిష్ఠ మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని ఉపయోగించారని ఇటీవల కథనాలొచ్చాయి. మోషన్ క్యాప్చర్ తో పాటు మరికొన్ని అత్యాధునిక సాంకేతికతలు –విశ్వంభర– విజువల్స్ కోసం వాడుతున్నారు. ఈ చిత్రంలో దాదాపు 4,800 వీఎఫ్ఎక్స్ షాట్స్ ఉన్నాయని దర్శకుడు స్వయంగా వెల్లడించారు. ఫాంటసీ ప్రపంచంలోని వింత జీవులు, పాత్రల కదలికలు సహజంగా ఉండటం కోసం మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని ఉపయోగించారని సమాచారం.తెలుగులో పూర్తి స్థాయి మోషన్ క్యాప్చర్ సినిమాలు తక్కువ ఉన్నా కానీ కీలక సన్నివేశాల్లో దీని వాడకం పెరిగింది. ఇంతకుముందు నానీతో ఈగ సినిమా కోసం దీనిని రాజమౌళి ఉపయోగించారు. ఈగ కదలికల్ని మోషన్ క్యాప్చర్ సాంకేతికతతోనే సృష్టించారు. ఈగ కదలికల కోసం రాజమౌళి అప్పట్లోనే బేసిక్ మోషన్ స్టడీస్ వాడారు. బాహుబలి1, బాహుబలి 2 సినిమాల యుద్ధ సన్నివేశాల్లో వేల సంఖ్యలో సైనికులను చూపించడానికి.. జంతువుల కదలికల కోసం వాడారు. కల్కి 2898ాణలో అమితాబ్ బచ్చన్ (అశ్వత్థామ) పోరాట దృశ్యాలు, బుజ్జి (ూ× వాహనం) ఇంటరాక్షన్స్ కోసం మోషన్ క్యాప్చర్ సాంకేతికతను ఉపయోగించారు. –వారణాసి–లో మహేష్ బాబు యాక్షన్ సీక్వెన్సలు, గ్లోబల్ అడ్వెంచర్ సీన్ల కోసం ఇప్పుడు రాజమౌళి విరివిగా మోషన్ క్యాప్చర్ విధానాన్ని ఉపయోగిస్తున్నారు.అప్పట్లో కొచ్చాడయాన్ (విక్రమసింహ– తెలుగు) సినిమా కోసం మోషన్ క్యాప్చర్ సాంకేతికతను ఉపయోగంచారు. ఇది భారతదేశపు మొదటి పూర్తి స్థాయి ఫోటోరియలిస్టిక్ మోషన్ క్యాప్చర్ సినిమా. రజనీకాంత్ హీరోగా నటించారు. కానీ చెత్త విజువల్స్ తో సినిమా ఫెయిలైంది.ఇటీవల రాజమౌళి మాట్లాడుతూ..గతంలో బాహుబలి, ఈగ వంటి సినిమాల సమయంలో మన దేశంలో ఇలాంటి ల్యాబ్ ఉండి ఉంటే.. నేను ఆ సినిమాలను ఇంకా అద్భుతంగా తీసేవాడిని అని వ్యాఖ్యానించారు. ఇప్పుడు అన్నపూర్ణ స్టూడియోస్ లోనే ఈ సాంకేతికత అందుబాటులోకి రావడంతో భవిష్యత్ లో తెలుగు సినిమా, సౌత్ సినిమా ఏ రేంజుకు వెళ్లబోతోందో ఊహించుకోవచ్చు

# అందాల ప్రమాణాలకు చెక్.. కాన్ఫిడెన్స్‌తో ట్రెండ్ సెట్ చేస్తున్న మృణాల్



హీరోయిన్లపై సైజ్ జీరో ముద్ర వేయాలనే ఒత్తిడి సినీ ఇండస్ట్రీలో కొత్తదేమీ కాదు. కానీ ఆ ట్రెండ్‌కు భిన్నంగా తన స్వరాన్ని వినిపిస్తున్నారు మృణాల్ ఠాకూర్ . తనకు ఆరోగ్యం ముఖ్యమని, అవాస్తవమైన అందాల ప్రమాణాలను మ్యాచ్ చేయడం తనకు ముఖ్యం కాదని ఆమె స్పష్టంగా చెప్పడం, కేవలం వ్యక్తిగత అభిప్రాయంగా మాత్రమే కాకుండా బాడీ పాజిటివిటీపై ఒక స్ట్రాంగ్ స్టేట్‌మెంట్ గా మారింది.తెలుగు ఆడియన్స్ తన గ్లామర్ ను, స్క్రీన్ ప్రెజెన్స్ ను యధాతథంగా స్వీకరించారని ఆమె చెప్పడం చూస్తుంటే బాలీవుడ్ లో మృణాల్ తన బరువు విషయంలో ప్రశ్నలు ఎదుర్కొన్నారేమో అనిపిస్తోంది. బాలీవుడ్ లో హీరోయిన్లకు సన్నగా, ఒక నిర్దిష్ట శరీరాకృతితో కనిపించాలనే అంచనాలు ఎక్కువగా ఉంటాయనే సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మృణాల్ చేసిన వ్యాఖ్యలు రెండు ఇండస్ట్రీల మధ్య ఉన్న మైండ్‌సెట్ తేడాను చాలా స్పష్టంగా చూపిస్తున్నాయి.ఇది కేవలం ప్రాంతీయ పోలిక మాత్రమే కాదు, మహిళలపై ఉండే అందాల ప్రమాణాలపై పెద్ద చర్చకు దారి తీసే అంశం. ఫిట్‌గా ఉండటమంటే కచ్చితంగా సన్నగా ఉండటం కాదని మృణాల్ చెప్తున్న విషయం, యువతకు ఆరోగ్యకరమైన దృక్పథాన్ని అందిస్తుంది. శరీరాన్ని మార్చుకోవడం కంటే, దాన్ని అంగీకరించి సంరక్షించుకోవడం ముఖ్యమనే భావన ఆమె మాటల్లో స్పష్టంగా కనిపిస్తుంది. సోషల్ మీడియా కాలంలో బాడీ షేమింగ్ కామెంట్లు సాధారణమైపోయిన నేపథ్యంలో, ఒక ప్రముఖ నటి ఇలాంటి స్పష్టమైన స్టాండ్ తీసుకోవడం ప్రాముఖ్యతను సంతరించుకుంది.రీసెంట్ గా రిలీజైన డెకాయిట్ సినిమాలోని సాంగ్ లో కూడా మృణాల్ లుక్‌కు విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. అడివి శేష్ తో కలిసి ఆమె కనిపించిన ఆ సాంగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. అభిమానులు ఆమె అందాన్ని, సహజమైన ఆకర్షణను, ఆత్మవిశ్వాసాన్ని ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు. నేచురల్ బ్యూటీ, ఎఫర్ట్‌లెస్ చార్మ్, రియల్ గ్లామర్ లాంటి పదాలతో ఫ్యాన్స్ ఆమెను పొగిడేస్తున్నారు. ఇది ప్రేక్షకుల అభిరుచుల్లో కూడా మార్పు వస్తోందనే సంకేతంగా చూడొచ్చు.కాగా మృణాల్ తన శరీరాన్ని తాను అంగీకరించిన తర్వాత మరింత కాన్ఫిడెంట్ గా మారానని చెప్పారు. కెరీర్ ప్రారంభ దశలో ఉన్న అనుమానాలు, బాహ్య విమర్శలు ఇప్పుడు తనను ప్రభావితం చేయవని ఆమె చెప్తున్నారు. ఈ మార్పు ఆమె వ్యక్తిగత ఎదుగుదలకు కూడా నిదర్శనం. నటిగా మాత్రమే కాకుండా, ఒక మహిళగా తన నిర్ణయాలను గౌరవించడాన్ని నేర్చుకున్నానని ఆమె చెప్తున్న మాటలు ఇన్‌స్పైరింగ్ గా ఉన్నాయి. మృణాల్ తీసుకున్న ఈ స్పష్టమైన వైఖరి, ఇతర నటీమణులకు కూడా ధైర్యం ఇచ్చేలా ఉంది. మొత్తానికి, ఇది ఒక హీరోయిన్ లుక్ గురించి వచ్చిన ప్రశంసల కథ మాత్రమే కాదు. ఇది బాడీ పాజిటివిటీ, ఇండస్ట్రీ మైండ్‌సెట్ మార్పు, ఫ్యాన్ సపోర్ట్, మరియు ముఖ్యంగా ఒక మహిళ తనను తాను అంగీకరించుకున్న ఆత్మవిశ్వాస ప్రయాణం గురించి చెప్పే కథ అని చెప్పొచ్చు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM